RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
PRESS
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :193 | ఆదివారం నవంబర్ 08, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

13,629 అడుగుల ఎత్తులో 'IL-76MD' ల్యాండింగ్..

వాయుసేన రికార్డు



- లద్ధాఖ్‌లోని న్యోమా స్థావరంలో ఐఎల్-76ఎండీ విమానం ల్యాండింగ్.
- 13,629 అడుగుల ఎత్తులో విజయవంతంగా ల్యాండింగ్.
- ప్రపంచంలోనే ఈ విమానానికి ఇదే అత్యంత ఎత్తయిన ల్యాండింగ్.
- సిబ్బంది నైపుణ్యం, కచ్చితత్వానికి నిదర్శనం.

విమానయాన చరిత్రలో భారత వైమానిక దళం అరుదైన రికార్డు సృష్టించింది. వాయుసేనకు చెందిన, రష్యన్ తయారీ భారీ రవాణా విమానం 'ఐఎల్-76ఎండీ' .. లద్ధాఖ్‌లోని 13,629 అడుగుల ఎత్తయిన న్యోమా వైమానిక స్థావరంలో విజయవంతంగా ల్యాండ్ అయింది. ప్రపంచంలో ఈ విమానం సాధించిన అత్యంత ఎత్తయిన ల్యాండింగ్ ఇదేనని వాయుసేన 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. విమాన అసాధారణ సామర్థ్యానికి ఇదొక నిదర్శనమని.. సిబ్బంది అత్యుత్తమ నైపుణ్యాలు, కచ్చితత్వం దీనికి తోడయ్యాయని తెలిపింది. ఈ ల్యాండింగ్‌ను దేశ వ్యూహాత్మక వాయు రవాణా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే చారిత్రక ఘట్టంగా పేర్కొంది. 2లో

క్రమశిక్షణే

సైనికుడిని యోధుడిగా మారుస్తుంది



2లో

ప్రతి విషయాన్ని విచారించే అధికారం ఈడీకి లేదు:

కర్ణాటక హైకోర్టు



2లో



ఎమర్జెన్సీ నిర్ణయం పొరపాటే - సోనియా

- ఎమర్జెన్సీ నిర్ణయం తప్పేనని సోనియా వ్యాఖ్య.
- ఇందిరా గాంధీ కూడా ఇదే భావించి ఉండొచ్చని వెల్లడి.
- ఎమర్జెన్సీని రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.
- ఎన్నికల వరకు వేచి ఉండాలని రాజీవ్ సూచన.
- ఒత్తిడితో నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్య.

2లో

తాగునీటితో ఫ్లోర్‌క్లీనింగ్..

అక్షయకల్ప ఫార్మ్స్ అండ్ ఫుడ్స్‌కు రూ.20వేల జరిమానా



హైదరాబాద్: తాగునీరు వృథా చేస్తున్న వారిపై జలమండలి కఠిన చర్యలు చేపడుతోంది. ఫ్లోర్ క్లీనింగ్‌కు తాగునీరు వాడినందుకు రూ. 20 వేల జరిమానా విధించింది. జూబ్లీహిల్స్‌లోని అక్షయకల్ప ఫార్మ్స్ అండ్ ఫుడ్స్ సంస్థపై ఈమేరకు చర్యలు చేపట్టింది. జరిమానాతో పాటు తాగునీటి కనెక్షన్‌ను తాత్కాలికంగా తొలగించింది. ఇప్పటికే నీటి వృథాపై దృష్టి సారించిన జలమండలి.. హైదరాబాద్‌లోని పలు పబ్‌లు, హోటళ్లకు జరిమానాలు విధించింది. 2లో

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలి

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

- దీపావళి పండుగ ఆనందం అందరికీ కలగాలి
- సమాజంలో సౌభ్రాతృత్వం, సాన్నిహిత్యం పెంపొందించాలి
- తెలంగాణలో శాంతి, అభివృద్ధులు కొనసాగాలి



"దీపావళి వెలుగులు ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలి. సమాజంలో సౌభ్రాతృత్వం, సాన్నిహిత్యం పెంపొందించి, తెలంగాణలో శాంతి, అభివృద్ధులు కొనసాగేలాగా అందరం కృషి చేద్దాం."

2లో

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడారు.. దీపావళి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, చీకట్లను పారద్రోలిపి వెలుగులు నింపే పండుగ అని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సందేశం:

వరి ధాన్యం

నిల్వకు రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోలు



- తేమ పరీక్ష, శుభ్రపరచడం, ఆరబెట్టడం, నిల్వకు ఒకే ప్రాంగణంలో సదుపాయాలు
- పౌర సరఫరాల సంస్థ ద్వారా నేరుగా, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటుకు రెండు నమూనాలు

ఏపీ పరిషత్ ఫలితాల్లో కూటమి హవా



- కౌంటింగ్‌లో కూటమి అభ్యర్థుల ఆధిక్యం.
- 170కిపైగా జడ్పీటీసీ స్థానాల్లో విజయం.
- 2 వేలకు పైగా ఎంపీటీసీ స్థానాల్లో ఆధిక్యం.
- జడవల్లిలో 74 ఓట్లతో తెదేపా గెలుపు.
- గంజాయిభద్ర, హాఫ్‌పేట, సుద్దపల్లెలోనూ తెదేపా విజయం.
- పులివెందుల జడ్పీటీసీగా భారతి గెలుపు.

అమరావతి: ఏపీలో పరిషత్ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాల్లో కూటమి అభ్యర్థుల జోరు కనిపిస్తోంది. మొత్తం 659 జడ్పీటీసీ స్థానాల్లో 170కిపైగా స్థానాల్లో.. మొత్తం 9,821 ఎంపీటీసీ స్థానాల్లో రెండు వేలకుపైగా చోట్ల కూటమి హవా కొనసాగుతోంది. గుంటూరు జిల్లా జడవల్లి ఎంపీటీసీ స్థానంలో తెదేపా అభ్యర్థి విజయం సాధించారు. 74 ఓట్ల తేడాతో గెలుపొందారు. మన్యం జిల్లా సాలూరు మండలం గంజాయిభద్ర ఎంపీటీసీ స్థానంలో తెదేపా అభ్యర్థి చిరంజీవి విజయం సాధించారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం హాఫ్‌పేట ఎంపీటీసీ స్థానాన్ని తెదేపా దక్కించుకుంది. కడప జిల్లా పెద్దముడియం మండలం సుద్దపల్లె ఎంపీటీసీ స్థానంలో తెదేపా గెలుపొందింది. కడప జిల్లా పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని తెదేపా కైవసం చేసుకుంది. ఇక్కడ తెదేపా అభ్యర్థి భారతి 1463 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2లో

నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు.. చైర్మన్లతో పాటు డైరెక్టర్ పదవులూ భర్తీ చేస్తాం: మహేష్ గౌడ్



రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వెల్లడించారు. చైర్మన్ల పదవులతో పాటు వివిధ సంస్థల్లో డైరెక్టర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు పదవుల కేటాయింపు అంశంపై కసరత్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. 2లో

ప్రజాతీర్పును అపహాస్యం

చేయడం జగన్‌కు అలవాటుగా మారింది



పట్టణం నుంచి పల్లె వరకు కూటమి సుపరిపాలనకు ప్రజలు పట్టం కట్టారని తెదేపా (ఎన్ఆర్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కూటమి ఘన విజయానికి సహకరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వైకాపా ఎన్ని విధ్వంసాలు సృష్టించినా ప్రజలు కూటమి పార్టీలకే జై కొట్టారని, ఈ విజయం కేవలం ఎన్నికల్లో గెలుపు మాత్రమే కాదని.. కూటమి పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఎన్నికల విధానంపై జగన్ చేస్తున్న వ్యాఖ్యలు 2.60 కోట్ల మంది ఓటర్లను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. 2లో

- పట్టణం నుంచి పల్లె వరకు కూటమికి ఘన విజయం.
- ప్రజల నమ్మకానికి ఈ గెలుపు నిదర్శనం.
- వైకాపా విధ్వంసాలను ప్రజలు తిరస్కరించారు.
- జగన్ వ్యాఖ్యలు 2.60 కోట్ల ఓటర్లను అవమానించడమే.
- ఈవీఎంలు, బ్యాలెట్.. ప్రజల మద్దతు కూటమికే.
- ప్రజాతీర్పును అపహాస్యం చేయడం జగన్‌కు అలవాటు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

ట్రంప్, మోదీ మధ్య పోలికలన్నీ పైపైనే!

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అక్కడి రిపబ్లికన్ పార్టీకి అనూహ్య ఓటమి ఎదురుకావటం చూసి ప్రపంచవ్యాప్తంగా లిబరల్స్ చాలా సంతోషంగా ఉన్నారు. వారే కాదు, ట్రంప్ పాలన ప్రపంచవ్యాప్తంగా ఎంత గందరగోళాన్ని సృష్టించిందో చూసి ఆందోళన చెందినవారంతా ఈ ఫలితాలను చూసి సంతోషించారు. ప్రపంచమంతా ఎందుకు ఇంత ఊరట చెందిందో అర్థం చేసుకోవడం సులువే.

మనలో చాలామంది అమెరికాను, దాని రాజకీయ వ్యవస్థను చాలా కట్టుదిట్టమైనదని భావిస్తూ పెరిగారు. మా యూనివర్సిటీలో కూడా అమెరికా రాజకీయ వ్యవస్థ గురించి అలాగే బోధించారు. అమెరికాలో వ్యవస్థల మధ్య పరస్పర నియంత్రణ చాలా బలంగా ఉంటుందనీ, అందుకే ఎవరో ఒక వ్యక్తి దూకుడు వల్ల మొత్తం వ్యవస్థ తడబడే అవకాశం లేదనీ మాకు చెప్పారు. ఆ దేశంలో ప్రతి నిర్ణయం వెనుకా అందరి ఏకాభిప్రాయమూ ఉండటమన్నది తప్పనిసరి అన్నారు. కానీ ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక ఆ భ్రమలన్నీ పటాపంచలయ్యాయి. తన దేశం ఏ ఆదర్శాల మీద నిలబడిందో వాటి పట్ల ఏ ఖాతరూ లేని ఒక బలమైన నాయకుడు తల్చుకుంటే వ్యవస్థల మధ్య పరస్పర నియంత్రణను సులభంగా రద్దు చేయగలడు, సుప్రీంకోర్టు నుంచి మద్దతు కూడగట్టుకోగలడు, చట్టసభలను చెప్పుచేతల్లో పెట్టుకుని నడిపించగలడు, మీడియాను బెదరగొట్టగలడు, మైనారిటీలను పీడించగలడు, కుబేరులైన దోస్తులకు మరింత దోచిపెట్టగలడు, కీలక నిర్ణయాల వెనుక ఏకాభిప్రాయం ఉండాలన్న సూత్రాన్నే అపహాస్యం చేయగలడు.

భారత్ విషయానికొస్తే-- ఇక్కడి ప్రజాస్వామ్య వ్యవస్థపై మనకు ఆ మాత్రం భ్రమలు కూడా లేవు. ఇక్కడ ఒక బలమైన నాయకుడు తల్చుకుంటే చాలా సులభంగా రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయగలడని మనకు తెలుసు. ఇందిరాగాంధీ ఆ పని చేశారు. ఇప్పుడు ప్రధానమంత్రి మోదీ కూడా, ఏకాభిప్రాయ సూత్రాన్ని లెక్కచేయకుండా, ప్రజాస్వామ్య గత ఆనవాయితీలను పట్టించుకోకుండా, ఇష్టం వచ్చినట్టు ఏదైనా చేయగలుగుతున్నారు.

ట్రంప్‌కు ఎదురుదెబ్బ తగిలినందుకు భారత్‌లో కొందరు ఆలోచనాపరులు సంతోషించారంటే దానికి కారణం-- అమెరికా పరిణామాలను మన దేశ పరిస్థితులకు అన్వయించుకున్నప్పుడు వారిలో చిగురించిన ఆశే! ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతుడైన ట్రంప్ లాంటి వ్యక్తికే ఎదురుదెబ్బ తగిలిందంటే, మరి మన దేశ నాయకత్వం పరిస్థితి ఏమిటి? ఇక్కడ కూడా అదే జరిగే అవకాశం ఉందా? అన్నది వారి ఆలోచన. క్లుప్తంగా చెప్పాలంటే, అవును, జరిగే అవకాశం ఉంది. అయితే అమెరికా, భారతదేశాల మధ్య పోలికల గురించి మనం అతిగా ఊహించుకోకూడదు. ఎందుకంటే ఈ రెండు దేశాల మధ్య ముఖ్యమైన తేడాలు కూడా ఉన్నాయి.

ముందు పోలికల గురించి మాట్లాడుకుందాం. అమెరికాలో ఎన్నికల ఫలితాల తర్వాత అక్కడ గెలిచిన డెమొక్రటిక్ అభ్యర్థులు చేసిన ప్రసంగాలను వింటే, అవి మనకు ఎంతోకొంత ఈ దేశంలోని పరిస్థితిని గుర్తుచేయక మానవు. ఉదాహరణకు, మిషిగన్ నుంచి కొత్తగా ఎన్నికైన 42 ఏళ్ల సెనేటర్ అబ్దుల్ ఎల్ సయెద్-- తన ప్రత్యర్థులు ఇస్లాంను ఒక దుష్ట మతంగా చిత్రీకరించారనీ, ముస్లింలపై వ్యతిరేకత తీసుకురావటం ద్వారా తనను ఓడించాలని చూసారనీ చెప్పారు. సెనేటర్‌గా ఎన్నికైన 37 ఏళ్ల జేమ్స్ తలారికో మన రాహుల్‌గాంధీని గుర్తు తెస్తూ, విభజన రాజకీయాల స్థానంలో ప్రేమతో కూడిన రాజకీయాలను తేవాలని పిలుపునిచ్చారు. అలాగే, 39 ఏళ్ల సెనేటర్ జాన్ ఒసాఫ్ తన ప్రసంగంలో-- ఒకపక్క ప్రజలంతా పేదరికంలోకి కూరుకుపోతుంటే మరింత డబ్బు కూడబెడుతున్న కుబేరులను తీవ్రంగా విమర్శించారు. ఇవన్నీ మనకు ఇక్కడి పరిస్థితినే తలపిస్తాయి. అయితే గమనించాల్సిన అంశం ఒకటుంది. రిపబ్లికన్లు ఓడిపోవటానికి కారణం సమాజంలో చీలికలు తెచ్చిన ట్రంప్ విధానాలో, అతను మైనారిటీల పట్ల వెళ్లగక్కిన విద్వేషమో కాదు. అమెరికన్లకు నిజంగానే అలాంటి ధోరణి నచ్చకపోతే, వారు అసలు ట్రంప్‌ను ఎన్నుకునేవారే కాదు.

రిపబ్లికన్ల ఓటమికి ప్రధాన కారణం అక్కడి ద్రవ్యోల్బణం (×అటశ్రీఖ్అశీఅ) అని ఎన్నికల సర్వేలు చెప్తున్నాయి. అలాగే అమెరికా ఇరాన్‌తో చేస్తున్న ఎప్పటికీ గెలవలేని యుద్ధం కూడా మరో కారణం. అలాగే ప్రపంచంలోని పలు దేశాలపై ట్రంప్ విధించిన అర్థంపర్థంలేని సుంకాలు కూడా ద్రవ్యోల్బణ పరిణామాలకు దారితీశాయి. అక్కడ ఫలితాలను ప్రభావితం చేసిన కీలకమైన అంశాలు ఇవే. ఈ విషయాల్లో మన దేశం పరిస్థితి పూర్తిగా వేరు. మన దేశంలో ద్రవ్యోల్బణం ఇంకా అంతటి పెద్ద సమస్యగా మారలేదు. కుబేరుల ఆధిపత్యంపై ఇక్కడ కొంత అసంతృప్తి ఉన్న మాట నిజమే కానీ, అది ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే స్థాయికి ఇంకా వెళ్లలేదు. అలాగే మనం అమెరికా వలే గెలవలేని యుద్ధాలేమీ చేయడం లేదు.

ట్రంప్--మోదీల స్వభావాల్లో కూడా స్పష్టమైన తేడాలున్నాయి. ట్రంప్ విపరీతమైన అధికార మదంతో, అతిశయించిన స్వీయమోహంతో, చపలచిత్తంగా వ్యవహరించే ఒక విచిత్రమైన వ్యక్తి. మోదీ మాత్రం తెలివిగా ఆలోచిస్తారు, ఆచితూచి అడుగులు వేస్తారు, దీర్ఘకాలిక వ్యూహాలు పన్నుతారు. ఆయన పాలనకు వ్యతిరేకంగా నిరసనల నేపథ్యంలో ఆయన రాజకీయ కౌశలం కొంత మసకబారినట్టు కనిపిస్తే కనిపించవచ్చు. అయినప్పటికీ, మోదీ అత్యంత ప్రతికూలతల మధ్య కూడా ట్రంప్ కంటే వెయ్యిరెట్లు తెలివిగా వ్యవహరించగలరు.

ఉదాహరణకు, మధ్యంతర ఎన్నికల్లో తన పార్టీకి ఎలాంటి ఘోర పరాజయం ఎదురుకాబోతోందో గ్రహించడానికి ట్రంప్‌కి చాలా సమయం పట్టింది. కానీ మన దేశంలో మోదీ మాత్రం వచ్చే ఏడాది జరగబోయే ఉత్తరప్రదేశ్ ఎన్నికల గురించి నెలల ముందుగానే ఆలోచించడం మొదలుపెట్టారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ఆ పదవిలో కొనసాగించడానికి ఆయన ఇంత గట్టిగా ప్రయత్నించడానికి ఒక కారణం ఇదే.

ట్రంప్, మోదీల మధ్య తేడాను చూపించేవి మరో రెండు విషయాలు ఉన్నాయి. మొదటిది, ట్రంప్ ఎంత బెదిరింపుల వాతావరణాన్ని సృష్టించినప్పటికీ, అమెరికాలో ఇప్పటికీ నిజాలను వెల్లడించే ప్రధాన స్రవంతి వార్తా సంస్థలు సరిపడినన్ని ఉన్నాయి. కానీ మన దేశంలో దాదాపు ప్రధాన స్రవంతి మీడియా అంతా ప్రభుత్వానికి భయపడుతున్నది. ఇది ముఖ్యమైన తేడా. ఎందుకంటే, సరైన సమాచారం లేని ఓటర్లు ఎన్నికల సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోలేరు.ఇక రెండు దేశాల మధ్య ఎన్నికల గణాంకాల వైవిధ్యాన్ని కూడా ఒకసారి పరిశీలిద్దాం. కమలా హారిస్‌పై గెలిచినప్పుడు ట్రంప్‌కు 49.8శాతం ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం అమెరికాలో అత్యంత ప్రజాదరణ కోల్పోయిన అధ్యక్షుల్లో ఒకరైనప్పటికీ, ట్రంప్‌కు ఇప్పటికీ 34--35 శాతం మంది ఓటర్ల బలమైన మద్దతు ఉంది.

ఎడిటర్ చైతన్య

నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు.. చైర్మన్లతో పాటు డైరెక్టర్ పదవులూ భర్తీ చేస్తాం: మహేష్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నాయకుల పనితీరు, పార్టీ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన పూర్తి నివేదికను అధిష్టానానికి అందించినట్లు మహేష్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం గతంలో మాదిరిగా కాకుండా పార్టీ వ్యవహారాలపై మరింత నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తోందని చెప్పారు. నాయకుల పనితీరును అంచనా వేయడానికి ఏఐసీసీలో ప్రత్యేక వ్యవస్థ పనిచేస్తోందని వెల్లడించారు.

పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలు మూడు రోజుల పాటు ఢిల్లీకి వెళ్లకపోయినా వెంటనే సందేశాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దీన్ని బట్టి పార్టీ కార్యక్రమాలు, నాయకుల పనితీరుపై అధిష్టానం ఎంతటి నిశిత పర్యవేక్షణ చేస్తోందో అర్థమవుతోందన్నారు.

ఇక గవర్నర్ కోటాలో భర్తీ చేయాల్సిన ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై ఇప్పటివరకు ఎలాంటి చర్చ జరగలేదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపు కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా అందరూ కలిసి కార్యాచరణ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, పార్టీ వ్యవహారాలపై అధిష్టానం పర్యవేక్షణ వంటి అంశాలపై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఎమర్జెన్సీ నిర్ణయం పొరపాటే - సోనియా

మొదటిపేజీ తరువాయి

దేశంలో అత్యయిక స్థితి విధించిన ఘటనకు సంబంధించి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమర్జెన్సీ విధించాలనే నిర్ణయం ఓ పొరపాటు అని అన్నారు. తన అత్తగారు, నాటి ప్రధాని ఇందిరా గాంధీ కూడా ఇదే భావించి ఉండవచ్చని అనుకుంటున్నట్లు చెప్పారు. తన ఆత్మకథ పుస్తక రూపంలో త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో ఓ బ్రిటిష్ దినపత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆమె ఆసక్తికర విషయాలు వెల్లడించారు. సంజయ్ గాంధీని అదుపులో ఉంచి ఉంటే, ఎమర్జెన్సీ విధించిన తర్వాత జరిగిన నష్టంలో చాలావరకు నివారించి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు.

"ఎమర్జెన్సీ విధించడం పొరపాటే. ఇందిర కూడా అదేవిధంగా భావించారు. ఎమర్జెన్సీ నిర్ణయంపై కుటుంబంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీనిని రాజీవ్ గాంధీ కూడా వ్యతిరేకించారు. వచ్చే ఎన్నికల వరకు వేచి ఉండాలని తన తల్లికి చెప్పినప్పటికీ.. ఆమె చిన్న కుమారుడు సంజయ్ మాత్రం పట్టుబట్టారు. ప్రతిపక్షం తన తల్లిని నాశనం చేస్తుందని, వారిని కట్టడి చేయాలని ఓ రోజు ఫ్యామిలీ డిన్నర్‌లో వాదించారు.

రాజీవ్ తన తల్లిని నిలదీయడానికి ప్రయత్నించగా.. ఆమె వినడానికి నిరాకరించారు. ఈ విషయం కుటుంబంలో కూడా ఉద్రిక్తతలను పెంచింది. సంజయ్‌ను అదుపులో పెట్టి ఉంటే.. ఆ తర్వాత జరిగిన నష్టంలో చాలావరకు నివారించి ఉండేవారు. వాస్తవానికి ఇందిరా ఓ ప్రజాస్వామ్యవాది అని భావిస్తా. ఇలా చెప్తే చాలా మంది నవ్వుతారని తెలుసు. కానీ, నాటి ఎమర్జెన్సీ సమయంలో ఆమె ఏమాత్రం సౌకర్యంగా లేరని చెప్పగలను. ఆ భారం ఆమెపై చాలా ఎక్కువగా ఉండేదని అనుకుంటున్నా" అని సోనియా గాంధీ పేర్కొన్నారు.

ది హిందూకు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ సోనియా గాంధీ (గాశీఅఱు ఘఅనష్ట్రఱు) ఈ తరహా వ్యాఖ్యలే చేశారు. కేవలం సంజయ్ నుంచే కాకుండా సీనియర్ల నుంచి ఇందిరా గాంధీపై ఒత్తిడి ఉండేదన్నారు. ఆమె చుట్టూ ఉండే వాళ్లలో రాజీవ్ మాదిరిగా భిన్నంగా ఆలోచించేవారు తక్కువగా ఉండేవారని చెప్పారు. క్రమంగా ఆమె స్వయంగా పరిస్థితిని అర్థం చేసుకొని వాటిని చక్కదిద్దినట్లు వివరించారు. ఎమర్జెన్సీ విధించిన తర్వాతే అసలేం జరుగుతుందో తనకు అర్థమైందని.. ప్రజాస్వామ్య హక్కులు కట్టడి చేయడం, హెబియస్ కార్పస్ నిలిపివేయడం వంటివి జరిగాయన్నారు. కానీ, అది రాజ్యాంగబద్ధంగానే జరిగిందని సోనియా గాంధీ స్పష్టం చేశారు.

తాగునీటితో ఫ్లోర్‌క్లీనింగ్.. అక్షయకల్ప ఫార్మ్స్ అండ్ ఫుడ్స్‌కు రూ.20వేల జరిమానా

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మహానగరంలో తాగునీటి దుర్వినియోగం, నీటి వృథాపై పౌరులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా జలమండలి 'పానీ' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. పానీ యాప్‌ను నగరవాసులు డౌన్‌లోడ్ చేసుకుని నీటిని వృథా చేసే వారిపై ఫిర్యాదు చేయాలని కోరింది.

ప్రజాతీర్పును అపహాస్యం చేయడం జగన్‌కు అలవాటుగా మారింది

మొదటిపేజీ తరువాయి

జగన్ ఎన్ని అబద్ధాలు చెప్పినా, విధ్వంసాలకు పాల్పడినా ప్రజలు అభివృద్ధి వైపే మొగ్గు చూపారని స్పష్టం చేశారు. ఈవీఎంలైనా, బ్యాలెట్ బాక్సులైనా ప్రజల మద్దతు కూటమికే ఉందని, ప్రజాతీర్పును అపహాస్యం చేయడం జగన్‌కు అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. చొక్కా మడత పెడతామంటే భయపడే పరిస్థితుల్లో ప్రజలు లేరని జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ విజయం పాలనపై తమ బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో 2029 ఎన్నికల్లోనూ కూటమి విజయం సాధించడం ఖాయమని పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు.

వరి ధాన్యం

నిల్వకు రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోలు

మొదటిపేజీ తరువాయి

నవంబర్ 7 : వరి ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో ఆరబెట్టి, నాణ్యతను కాపాడుతూ ఎక్కువ కాలం భద్రపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోల వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తోంది. శనివారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైలోల నిర్మాణం, నిర్వహణ, నిధుల సమీకరణపై సమీక్షించారు. పంట కోత తర్వాత నిల్వ నష్టాలను తగ్గించడం, మార్కెట్‌లో ధర అనుకూలించే వరకు రైతులు ధాన్యాన్ని భద్రపరచుకునే వీలు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.

ధాన్యం సైలోలోకి ఎలా చేరుతుంది?

ధాన్యాన్ని పెద్ద మొత్తంలో నేరుగా నిల్వ చేయగల భారీ ఉక్కు గిడ్డంగులే సైలోలు. ప్రతిపాదిత సైలో కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేసేందుకు తూకం వంతెనలు, తేమ, నాణ్యతను పరీక్షించేందుకు ప్రయోగశాల ఏర్పాటు చేయనున్నారు. కేంద్రానికి వచ్చిన ధాన్యంలో మట్టి, చెత్త వంటి మలినాలను శుభ్రపరిచే యంత్రాలతో తొలగిస్తారు. తేమ ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని డ్రయర్లతో ఆరబెట్టి, సురక్షిత నిల్వకు అనువైన స్థాయికి తేమను తగ్గిస్తారు.

ఆరబెట్టిన ధాన్యాన్ని యాంత్రిక పరికరాల సాయంతో నేరుగా ఉక్కు సైలోల్లోకి తరలించి నిల్వ చేస్తారు. ఈ పద్ధతిలో గోనె సంచుల వినియోగం తగ్గుతుంది. నిల్వ సమయంలో ధాన్యం నాణ్యతను పరీక్షించేందుకు, పురుగుల బెడదను నియంత్రించేందుకు అవసరమైన ఏర్పాట్లనూ ప్రతిపాదించారు.

సైలోల ఏర్పాటుకు రెండు నమూనాలు

మొదటి నమూనాలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థల నుంచి రుణాలు సమీకరించి నేరుగా సైలోలను ఏర్పాటు చేయనుంది. రెండో నమూనాలో తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తించనున్న సుమారు 20 ప్రదేశాల్లో ప్రైవేటు పారిశ్రామికవేత్తలు సైలోలను ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తారు. పెట్టుబడులు ఆర్థికంగా ఆచరణీయమయ్యేందుకు పౌర సరఫరాల సంస్థ నిర్ణీత కాలానికి అద్దె చెల్లింపుల హామీ ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. సైలోల నిర్మాణ, నిర్వహణ వ్యయాలు, నిధుల సమీకరణ, అద్దె చెల్లింపు బాధ్యతలను అంచనా వేయాలని మంత్రి అధికారులను కోరారు.

తక్కువ వడ్డీకి ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అనువైన ప్రదేశాలను గుర్తించి, ఆర్థిక, సాంకేతిక నిపుణులతో సంప్రదించి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేయాలన్నారు.

మార్కెట్ ధర అనుకూలించినప్పుడు అమ్ముకునే వీలు

తాజాగా కోసిన వరి ధాన్యంలో సాధారణంగా సుమారు 25 శాతం తేమ ఉంటుందని మంత్రి వివరించారు. ఆరబెట్టే, భద్రంగా నిల్వ చేసే సదుపాయాలు లేక చాలామంది రైతులు అప్పటి మార్కెట్ ధరకే, కొన్నిసార్లు కోత ముగిసిన 24 గంటల్లోనే, ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. సైలో కేంద్రాల్లో శాస్త్రీయంగా ఆరబెట్టి నిల్వ చేసే వీలు కలిగితే రైతులు ధర అనుకూలించినప్పుడు ధాన్యాన్ని అమ్ముకోగలుగుతారని చెప్పారు.

ప్రీమియం వరి రకాల ధాన్యంలో తేమ సుమారు 25 శాతం ఉన్నప్పుడు క్వింటాలుకు రూ.3,500 నుంచి రూ.4,500 వరకు ధర పలుకుతోందని మంత్రి పేర్కొన్నారు. అదే ధాన్యాన్ని శాస్త్రీయంగా ఆరబెట్టి తేమను సుమారు 12 శాతానికి తగ్గిస్తే క్వింటాలుకు రూ.5,000 నుంచి రూ.5,500 వరకు ధర పలికే అవకాశం ఉందని వివరించారు. జేఎస్ఆర్, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ వంటి తెలంగాణ వరి రకాలకు దేశీయ, విదేశీ మార్కెట్లలో ఆదరణ పెరుగుతోందని, కొన్ని మార్కెట్లలో జేఎస్ఆర్ బియ్యం బాస్మతి

13,629 అడుగుల ఎత్తులో 'IL-76MD' ల్యాండింగ్.. వాయుసేన రికార్డు

మొదటిపేజీ తరువాయి

చైనాతో వాస్తవ నియంత్రణ రేఖ (ఖూజ)కు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న న్యోమా వ్యూహాత్మక వైమానిక స్థావరం.. గత ఏడాది నవంబర్‌లో అందుబాటులోకి వచ్చింది. ఇక్కడ యుద్ధ విమానాలు, హెలికాప్టర్లనూ ల్యాండ్ చేయొచ్చు. లద్దాఖ్‌లో ఈ తరహా నాలుగో వైమానిక స్థావరం ఇది. మిగతా మూడు లేహ్, కార్గిల్, థోయిస్‌లలో ఉన్నాయి. సైనిక అవసరాలకు అనుగుణంగా ఎల్ఏసీ వెంబడి అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్స్‌సహా దాదాపు అన్ని ఎయిర్‌ఫీల్డ్‌లలో రక్షణశాఖ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తోంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఎయిర్‌ఫీల్డ్‌గా పేరుపొందిన దౌలత్ బేగ్ ఓల్డీ ఏఎల్‌జీ (16,700 అడుగుల ఎత్తు)లో కూడా సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారు.విమానయాన చరిత్రలో భారత వైమానిక దళం అరుదైన రికార్డు సృష్టించింది. వాయుసేనకు చెందిన, రష్యన్ తయారీ భారీ రవాణా విమానం 'ఐఎల్-76ఎండీ' .. లద్దాఖ్‌లోని 13,629 అడుగుల ఎత్తయిన న్యోమా వైమానిక స్థావరంలో విజయవంతంగా ల్యాండ్ అయింది. ప్రపంచంలో ఈ విమానం సాధించిన అత్యంత ఎత్తయిన ల్యాండింగ్ ఇదేనని వాయుసేన 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. విమాన అసాధారణ సామర్థ్యానికి ఇదొక నిదర్శనమని.. సిబ్బంది అత్యుత్తమ నైపుణ్యాలు, కచ్చితత్వం దీనికి తోడయ్యాయని తెలిపింది. ఈ ల్యాండింగ్‌ను దేశ వ్యూహాత్మక వాయు రవాణా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే చారిత్రక ఘట్టంగా పేర్కొంది.

చైనాతో వాస్తవ నియంత్రణ రేఖ (ఖూజ)కు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న న్యోమా వ్యూహాత్మక వైమానిక స్థావరం.. గత ఏడాది నవంబర్‌లో అందుబాటులోకి వచ్చింది. ఇక్కడ యుద్ధ విమానాలు, హెలికాప్టర్లనూ ల్యాండ్ చేయొచ్చు. లద్దాఖ్‌లో ఈ తరహా నాలుగో వైమానిక స్థావరం ఇది. మిగతా మూడు లేహ్, కార్గిల్, థోయిస్‌లలో ఉన్నాయి. సైనిక అవసరాలకు అనుగుణంగా ఎల్ఏసీ వెంబడి అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్స్‌సహా దాదాపు అన్ని ఎయిర్‌ఫీల్డ్‌లలో రక్షణశాఖ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తోంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఎయిర్‌ఫీల్డ్‌గా పేరుపొందిన దౌలత్ బేగ్ ఓల్డీ ఏఎల్‌జీ (16,700 అడుగుల ఎత్తు)లో కూడా సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారు.

క్రమశిక్షణే సైనికుడిని యోధుడిగా మారుస్తుంది: రాజ్‌నాథ్ సింగ్

మొదటిపేజీ తరువాయి

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాయుసేన సిబ్బందితో కలిసి దీపావళి వేడుకలు చేసుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బాగ్‌డోగ్రా ఎయిర్‌ఫీల్డ్‌లో నిర్వహించిన వేడుకల్లో సైనికులకు ఆయన మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ.. భారత వైమానిక దళ సిబ్బంది ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావాన్ని ప్రశంసించారు. మన సాయుధ దళాలు సరిహద్దుల్లో రేయింబవళ్లు కాపలాగా ఉండటం వల్లే, దేశ ప్రజలు ప్రతి పండగను ఆనందంగా, స్వేచ్ఛగా జరుపుకొంటున్నారని తెలిపారు. వారు చూపే ధైర్యం, నిస్వార్థ సేవకు యావత్ దేశం ఎంతో గర్వపడుతోందన్నారు. 'ఆపరేషన్ సిందూర్'తో మన వాయుసేన శక్తి ప్రపంచానికి తెలిసిందన్నారు.

'సైనికులలో ధైర్యం, క్రమశిక్షణ లేకపోతే అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా అది నిష్ప్రయోజనమే. మన సాయుధ దళాలు క్రమశిక్షణకు మారుపేరు. అదే ఒక సాధారణ సైనికుడిని అసాధారణ యోధుడిగా మారుస్తుంది. అదే సమయంలో డ్రోన్లు, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలతో సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలతో సాయుధ దళాలను సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవడానికి మన సైనికులు డ్రోన్లను ప్రయోగించడం, సైబర్ సెక్యూరిటీ వంటి కొత్త యుద్ధ పద్ధతులను నేర్చుకుంటున్నారు. రాబోయే రోజుల్లో సాంకేతికనే ఆయుధంగా చేసుకునేలా మన దళాలు మరింత మెరుగవ్వాలి. మీ అందరి సహకారంతో భారత్ మరింత ముందుకు వెళ్తుందని నాకు పూర్తి నమ్మకం ఉంది' అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

ఇవి మిఠాయిలు కాదు.. పర్యావరణ హిత కొవ్వొత్తులు

దేశంలో పెరుగుతోన్న రక్షణ ఉత్పాదక సామర్థ్యాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషి వల్లే దేశీయ స్టార్టప్‌లు, పరిశ్రమలు.. డ్రోన్‌లు, డ్రోన్ నిరోధక వ్యవస్థలు, సైనికుల కోసం అధునాతన పరికరాలను అభివృద్ధి చేస్తున్నాయన్నారు. భవిష్యత్తులో అన్ని రకాల ఆయుధాలు, క్షిపణులను సొంతంగా తయారు చేసుకునే స్థాయికి భారత్ ఎదగాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదే సమయంలో దేశ సరిహద్దుల్లో సైనికులు అక్కడి ప్రజలతో బలమైన సంబంధాలు కొనసాగించాలని రక్షణ మంత్రి సూచించారు. అలా అయితేనే దేశంలో కల్లోలం సృష్టించేందుకు శత్రువులు చేసే ప్రయత్నాలను తిప్పికొట్టగలమన్నారు.

ప్రతి విషయాన్ని విచారించే అధికారం ఈడీకి లేదు:

మొదటిపేజీ తరువాయి

కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (జుణ) అధికారాలపై కర్ణాటక హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తన దృష్టికి వచ్చిన ప్రతీ విషయాన్ని విచారించే అధికారం ఆ సంస్థకు లేదని పేర్కొంది. మనీలాండరింగ్ కేసులో దర్యాప్తు చేపట్టడానికి చట్టబద్ధమైన నిబంధనలను దాటవేసే అధికారం దానికి లేదని స్పష్టం చేసింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (గ్రమీూూ) కింద.. ఈడీకి ఉన్న అధికారాల పరిధిలో లేని నేరాలపై ఆ చట్టం కింద విచారణ చేపట్టవద్దని ఆదేశించింది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేవై నంజగౌడ, ఆయనతో సంబంధం ఉన్న ఇతరులతో సహా పలువురు పిటిషనర్లపై దర్యాప్తు సంస్థ చేపట్టిన విచారణలను జస్టిస్ ఎంఐ అరుణ్ కొట్టేశారు.

ఆస్తుల జప్తును ధ్రువీకరిస్తూ పీఎంఎల్ఏ అథారిటీ ఇచ్చిన ఉత్తర్వును హైకోర్టు కొట్టివేసింది. అలాగే, పిటిషనర్లలో ఒకరి నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులను తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. కోలారు, చిక్కబళ్లాపుర జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల యూనియన్ లిమిటెడ్ (కోముల్)లోని ఉద్యోగుల నియామకాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై ఇటీవల ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే దర్యాప్తును సవాల్ చేస్తూ..నమోదైన పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ అవకతవకలపై ఎఫ్ఐఆర్ లేదా, అధికారిక క్రిమినల్ కేసు నమోదయితేనే ఈడీకి దర్యాప్తు చేసే అవకాశం ఉంటుందని తెలిపింది. అంతే కానీ మనీలాండరింగ్ ఆరోపణలను సుమోటోగా తీసుకొని దర్యాప్తు చేపట్టడం సరైన చర్య కాదని పేర్కొంది.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలి: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రజల జీవితాల్లోని చీకట్లను తొలగించి, వారి బతుకుల్లో కొత్త వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయ

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 08, 2026

హరీష్ రావు కాదు.. ఆయన అబద్ధాల రావు

ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్

హైదరాబాద్ నవంబర్ 7 జనతెలంగాణ

హరీష్ రావు కాదు.. ఆయన అబద్ధాల రావు.. మేం ఎప్పటి నుంచో చెప్తున్నాం. అని

ఆయన అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా తయారై రోడ్లు పట్టుకుని తిరుగుతున్నాడు

బోర్లలో నీళ్లు లేక ఎండిపోయిన పంటలను వెతుక్కొని అక్కడికి వెళ్లి ప్రభుత్వంపై శాపనార్థాలు పెడుతున్నాడు..

రాష్ట్రంలో కరెంటు కోతల వల్ల ఇప్పటి వరకు ఒక్క ఎకరం కూడా ఎండిపోలేదు. అని వివరించారు

మధ్యలో కొంత ఇబ్బంది వస్తే వెంటనే సమస్యను పరిష్కరించాం. అని

విద్యుత్ కొరతల వల్ల కాదు.. బోర్లలో నీళ్లు లేకపోవడం వల్లనే పంటలు ఎండిపోయాయని రైతులే ఒప్పుకుంటున్నారు.

అయినా హరీష్ రావు అనే అబద్ధాల రావు పచ్చి అబద్ధాలను పదే పదే చెబుతూ రైతులను మోసం చేయాలని చూస్తున్నాడు..

మేడిగడ్డ దగ్గర నీళ్లు ఎత్తకుండా ఆంధ్రాకు నీళ్లు వదిలేస్తున్నారని హరీష్ రావు నీచ ప్రచారం చేస్తున్నాడు అని పేర్కొన్నారు

ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక రైతులు అల్లాడుతుంటే వాళ్ల కన్నీళ్లపై హరీష్ రావు లాంటి వాళ్లు రాజకీయం చేస్తున్నారు.

అనావృష్టి రేవంత్ రెడ్డి సృష్టి అంటూ హరీష్ రావు దిమాక్ లేని మాటలు మాట్లాడుతున్నాడు.

కరోనా సృష్టికర్త కేసీఆర్.. ఎబోలా సృష్టికర్త హరీష్ రావు.. కలరా సృష్టికర్త కేటీఆర్ అని మేం అనలేమా..?

కేసీఆర్ హయాంలోనే కరోనా వచ్చింది

దానికి కారణం రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో బీజేపీ అని మేం అన్నామా..? మేం ఆనాడు రాజకీయం చేయలేదు..?

కానీ బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఈ మాటలు మేం మాట్లాడం. అని

ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం ఉన్న విషయం రైతులందరికీ తెలుసు.

ఏప్రిల్ నెల నుంచి రైతులను అప్రమత్తం చేస్తున్నాం.. వ్యవసాయ అధికారులతో రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం. అని తెలిపారు

పరిస్థితిని అర్థం చేసుకుని రైతులు సహకరిస్తున్నారు

కానీ కళ్లు లేని కబోదిలా హరీష్ రావు మాట్లాడుతున్నాడన్నారు

నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావుకు ఏ



మాత్రం మనస్సాక్షి ఉన్నా నిజం మాట్లాడాలి

కాళేశ్వరం దగ్గర నుంచి కిందకు పోతున్న నీళ్లను దేవాదుల, ఆ తర్వాత సీతారామ సాగర్ దగ్గర ఎత్తిపోయడం లేదా..?

హరీష్ రావు కళ్లకు ఎందుకు ఈ నీళ్లు కనిపించడం లేదు..?

దేవాదుల దగ్గర 16 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారని హరీష్ రావు ఎత్తిపొడుపుల మాటలు మాట్లాడుతున్నాడు.

దేవాదులలో మొత్తం 10 పంపింగ్ యూనిట్లు ఉన్నాయి. ప్రతి రోజు 10 పంపులు నిరంతరాయంగా పనిచేస్తే 0.23 టీఎంసీల నీళ్లను ఎత్తిపోయవచ్చు. అను వివరించారు

ఒక టీఎంసీ నీళ్లను ఎత్తిపోయడానికి నాలుగున్నర రోజులు పడుతుంది.

హరీష్ రావు మాత్రం బుర్ర లేకుండా మాట్లాడుతున్నాడు.

గత ప్రభుత్వ హయాంలో 2014--15 నుంచి 2022--23 వరకు తొమ్మిదేళ్లలో దేవాదుల నుంచి మొత్తం 86.127 టీఎంసీలు ఎత్తారు. అని తెలిపారు

ఏడాదికి సగటు 9.57 టీఎంసీలు మాత్రమే.

మా ప్రభుత్వం ఈ మూడేళ్లలో 68 టీఎంసీల నీళ్లు ఎత్తిపోసింది. 2024--25లో 18.067 టీఎంసీలు, 2025--26లో 18.20 టీఎంసీలు ఎత్తాం.

అంటే సగటు 18.13 టీఎంసీలు. గత ప్రభుత్వ సగటుతో పోలిస్తే 89 శాతం అధికం. అన్నారు

ఈ ఏడాదిలో మొదటి ఐదు నెలల్లోనే 16.71 టీఎంసీలు ఎత్తాం. అని

సీతారామ సాగర్ ద్వారా 8.10 టీఎంసీలు ఎత్తాం.

అంటే కాళేశ్వరం దిగువన ఇప్పటి వరకు మొత్తం 24.81 టీఎంసీలను ఎత్తిపోశాం.

ఈ నీటితో వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో లక్షలాది ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించాం. అని

ఇప్పుడు దుమ్ముగూడెం దగ్గర కూడా ఇసుక బస్తాలేసి నీటిని నిలిపి.. తాగునీటి అవసరాలకు మళ్లిస్తున్నాం.

కావాలంటే బీఆర్ఎస్ నాయకులు వెళ్లి చూడాలి.

గత ప్రభుత్వంతో పోలిస్తే మేం అధికారంలోకి వచ్చిన తర్వాత దిగువ గోదావరి నీటిని సమర్థంగా వినియోగించుకుంటున్నాం. అని పేర్కొన్నారు

దేవాదుల ద్వారా నీటి లిఫ్టింగ్ దాదాపు రెట్టింపైంది.

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను వ్యవసాయానికి సరఫరా చేస్తున్నాం.

మేడిగడ్డ దగ్గర కటక వత్తితే నీళ్లు ఎలా వస్తాయి..? కాళేశ్వరం బ్యారేజీల్లో మేడిగడ్డ కుంగిపోయింది.. సుందిళ్ల, అన్నారంలో సీపేజీ ఉంది.

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎల్లంపల్లినే ఇప్పుడు రైతులకు వరప్రదాయినిగా మారిందనీ తెలిపారు

కేసీఆర్ ఆనాడే తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు

మా ప్రభుత్వం తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు మొదలుపెట్టిందనీ

కృష్ణా జలాల్లో నీటి వాటాల పేరుతో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణకు తీరని అన్యాయం చేసింది

తెలంగాణకు కృష్ణా జలాల్లో మరణశాసనం రాసింది కేసీఆర్, హరీష్ రావు మాత్రమే.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో విభజన తర్వాత తాత్కాలిక ఏర్పాటు పేరుతో తెలంగాణకు ద్రోహం చేసిందనీ

ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అంగీకరించారు.

మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు తెలంగాణకు 558 టీఎంసీల న్యాయమైన వాటా కేటాయించాలని పోరాడుతున్నారన్నారు

కరువును రాజకీయాల కోసం వాడుకోవడం హరీష్ రావుకు మంచిది కాదు.

క్రాప్ హాలిడే ఉందని ఎప్పుడూ మా ప్రభుత్వం చెప్పలేదు అని తెలిపారు

నీటి లభ్యత ఆధారంగా పంటలు వేసుకోవాలని మాత్రమే సూచించారు.

సన్నవడ్లపై బీఆర్ఎస్ పార్టీ రాజకీయం చేసింది.. కానీ ఇప్పుడు సన్నవడ్లకు ఏ స్థాయిలో ధర వచ్చిందో అందరికీ తెలుసు..

హాలిడే తీసుకుని ఫామ్ హౌస్‌లో కూర్చున్నది కేసీఆర్ అని అన్నారు

రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ నవంబర్ 7 జన తెలంగాణ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

రాష్ట్ర ప్రజల ఆశయాలను నెరవేర్చుతూ, తెలంగాణను అభివృద్ధి మరియు సంక్షేమ రంగాల్లో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరింత ఉత్సాహంతో, అంకితభావంతో ముందుకు సాగాలని మహేష్ కుమార్ గౌడ్ గారు ఆకాంక్షించారు.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలి:

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 7 జన తెలంగాణ నీ ఇష్టం

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రజల జీవితాల్లోని చీకట్లను తొలగించి, వారి బతుకుల్లో కొత్త వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందన్నారు.

దీపాల వెలుగులతో ఇళ్లను, పరిసరాలను అలంకరించుకుని రాష్ట్ర ప్రజలంతా ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దీపావళి కాంతులు ప్రతి ఇంటా సుఖసంతోషాలను నింపాలని, ప్రజల జీవితాలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, శాంతిసౌభాగ్యాలతో వెల్లివిరియాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

పండుగ సంబరాల వేళ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, కాలుష్యానికి తావులేకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్నారులు, పెద్దలు అందరూ సురక్షిత వాతావరణంలో దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

వెలమల అభ్యున్నతికి కార్పొరేషన్ కీలకం

రత్నాకర్‌రావు ప్రజాసేవా స్ఫూర్తి మరువలేనిది

వెలమ కార్పొరేషన్‌తో సామాజిక అభ్యున్నతికి కృషి చేయాలి

నర్సింగరావుకు మంత్రి వివేక్ వెంకటస్వామి అభినందనలు

హైదరాబాద్, నవంబర్ 7:జన తెలంగాణ

తెలంగాణలో తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జువ్వాడి నర్సింగరావు ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ, సామాజిక వర్గ అభ్యున్నతికి కృషి చేయాలని శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆకాంక్షించారు. ప్రజాసేవలో జువ్వాడి కుటుంబం ప్రత్యేక గుర్తింపు పొందిందని, మాజీ ఎమ్మెల్యే జువ్వాడి రత్నాకర్‌రావు సేవలు, అభివృద్ధి స్ఫూర్తి చిరస్మరణీయమని కొనియాడారు.

శనివారం హకీంపేటలో నిర్వహించిన వెలమ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు.

జువ్వాడి నర్సింగరావు, ఆయన సోదరుడు కృష్ణారావు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలనే ఆలోచనతో పనిచేస్తుంటారని పేర్కొన్నారు. ప్రజాసేవకు అంకితమైన నర్సింగరావుకు వెలమ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కడం సంతోషకరమన్నారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.

మాజీ ఎమ్మెల్యే జువ్వాడి రత్నాకర్‌రావుతో తనకున్న అనుబంధాన్ని మంత్రి గుర్తుచేసుకున్నారు. తన తండ్రి గడ్డం వెంకటస్వామి, రత్నాకర్‌రావు మధ్య ఎంతో స్నేహపూర్వక సంబంధం ఉండేదన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన సమయంలో రత్నాకర్‌రావు ఎంతో ప్రోత్సహించారని, ధర్మపురి నియోజకవర్గంలో తనకు అండగా నిలిచారని తెలిపారు. ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధుల కేటాయింపులో రత్నాకర్‌రావు ఇచ్చిన సూచనలు ఎంతో విలువైనవని తెలిపారు.

ఏ ప్రాంతంలో అభివృద్ధి అవసరం ఉంది? ఏ వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి? పేద ప్రజలకు ఏ విధంగా ప్రయోజనం కల్పించాలి? అనే అంశాలపై సమగ్రంగా ఆలోచించి నిధులు కేటాయించాలని రత్నాకర్‌రావు సూచించేవారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు వ్యక్తిగత



ప్రయోజనాలకు కాకుండా ప్రజా అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన నుంచి నేర్చుకున్నానన్నారు.

రత్నాకర్‌రావు చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు చేసిన సేవలు నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని మంత్రి తెలిపారు. ఆయన కుటుంబం నుంచి వచ్చిన నర్సింగరావు కూడా అదే ప్రజాసేవా స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు.

జువ్వాడి నర్సింగరావుకు ప్రజలతో సత్సంబంధాలు, రాజకీయ అంశాలపై మంచి అవగాహన, సాధించాలనే పట్టుదల ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రజలకు అవసరమైన పనుల కోసం అధికారులను సంప్రదించడం, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపడం ఆయన ప్రత్యేకత అన్నారు.

కార్మిక శాఖ పరిధిలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని నర్సింగరావు కోరిన సందర్భాన్ని మంత్రి గుర్తుచేశారు. అధికారులు, సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చూపిన చొరవ అభినందనీయమన్నారు. ప్రజలకు ఏదైనా అవసరమైన పని ఉంటే పట్టుదలతో సాధించే స్వభావం ఆయనకు ఉందని కొనియాడారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే లక్షలాది కుటుంబాలకు గృహ నిర్మాణానికి అవకాశం కల్పించామని, రాబోయే రెండేళ్లలో మరో రెండు లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మొత్తం నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణం రాష్ట్రంలో చారిత్రాత్మకంగా నిలుస్తుందని తెలిపారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్నామని, సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాల మెరుగుదలే ఈ పథకం లక్ష్యమన్నారు.

ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు హాస్టల్ వసతులు, క్రీడా సదుపాయాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నామని వివరించారు. దేశంలోనే ఆదర్శంగా నిలిచే విద్యా వ్యవస్థను తెలంగాణలో నిర్మించాలన్నది ప్రభుత్వ సంకల్పమన్నారు.

అలాగే రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జువ్వాడి నర్సింగరావు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి వివేక్ వెంకటస్వామి ఆకాంక్షించారు. వెలమ సామాజిక వర్గంలోని పేద, వెనుకబడిన కుటుంబాలకు ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలవడంతోపాటు యువతకు అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని సూచించారు.

ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ కార్పొరేషన్ లక్ష్యాలను సమర్థవంతంగా నెరవేర్చాలని, జువ్వాడి కుటుంబం కొనసాగిస్తున్న ప్రజాసేవా సంప్రదాయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని మంత్రి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, వెలమ సామాజిక వర్గ ప్రముఖులు, కాంగ్రెస్

తాగునీటిని వృథా చేస్తే కఠిన చర్యలు:

జలమండలి



హైదరాబాదు నవంబర్ 7 జన తెలంగాణ

ఫ్లోర్ క్లీనింగ్‌కు తాగునీటిని వినియోగించినందుకు రూ.20 వేల జరిమానాలి

జూబ్లీహిల్స్‌లోని అక్షయకల్ప ఫార్మ్ అండ్ ఫుడ్స్ సంస్థపై చర్యలు

రూ.20 వేల జరిమానా వసూలు.. మురుగునీటి కనెక్షన్ తాత్కాలికంగా తొలగింపులి

తాగునీటి వృథాపై వాట్సాప్ నంబర్ 99499 30003కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి

హైదరాబాద్ నగరంలో తాగునీటి వృథా, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జలమండలి ప్రత్యేక చర్యలను ముమ్మరం చేసింది. రాబోయే వేసవిలో తాగునీటి లభ్యతపై సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును సంరక్షించేందుకు చర్యలు చేపడుతోంది.

ఈ క్రమంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 70లోని జర్నలిస్టు కాలనీలో ఫ్లోర్ క్లీనింగ్ కోసం తాగునీటిని దుర్వినియోగం చేస్తున్నట్లు గుర్తించిన జలమండలి అధికారులు రూ.20 వేల జరిమానా విధించి వసూలు చేశారు.

జూబ్లీహిల్స్ జర్నలిస్టు కాలనీ, ఇంటి నంబర్ 8-2-293/82/జీ/ూ/24లో మహమ్మద్ జరీనా బేగం (జూచీ చీశీ. 061112041) పేరుతో ఉన్న నీటి కనెక్షన్‌కు సంబంధించిన ప్రాంగణాన్ని అక్షయకల్ప ఫార్మ్ అండ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వినియోగిస్తోంది. ఈ ప్రాంగణంలో తాగునీటిని ఫ్లోర్ క్లీనింగ్‌కు ఉపయోగిస్తున్నట్లు గుర్తించిన అధికారులు జరిమానా విధించడంతో పాటు మురుగునీటి కనెక్షన్‌ను తాత్కాలికంగా తొలగించారు.

తాగునీటిని తాగడం, వంట వంటి అత్యవసర అవసరాలకు మాత్రమే ప్రాధాన్యంగా వినియోగించాలని జలమండలి సూచిస్తోంది. ఫ్లోర్ క్లీనింగ్, వాహనాల శుభ్రత, గార్డెనింగ్, నిర్మాణ పనులు వంటి అవసరాలకు తాగునీటిని వృథా చేయవద్దని కోరుతోంది. ఈ అవసరాలకు సాధ్యమైనంత వరకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది.

నగరవ్యాప్తంగా తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని జలమండలి హెచ్చరించింది.

తాగునీటి వృథాను గుర్తిస్తే ఫిర్యాదు చేయండి:

నగరంలో ఎక్కడైనా తాగునీటిని వృథా చేస్తున్నా, దుర్వినియోగం చేస్తున్నా ప్రజలు వెంటనే జలమండలికి సమాచారం అందించాలని కోరింది. సంబంధిత ప్రాంతం వివరాలు, ఫొటోలు లేదా వీడియోలను 99499 30003 వాట్సాప్ నంబర్‌కు పంపించాలని సూచించింది.

ప్రభుత్వ భూముల అమ్మకాల పైన నేను బహిరంగ చర్చకు సిద్ధం

కూకట్పల్లి నవంబర్ 7 జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూములను అమ్ముకుంటుందన్న కూకట్పల్లి శాసనసభ్యుడు విమర్శలను టిపిసిసి ఉపాధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తిప్పి కొట్టారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుత తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం పైనా, ప్రభుత్వ భూముల అమ్మకాల పైన బహిరంగ చర్చకు తాను సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. దమ్ముంటే కృష్ణారావు తను చేసిన ఆరోపణలపై నిలబడాలంటూ ఆయన చాలెంజ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూములను అమ్ముకుంటోశీదంటూ కూకట్పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు శుక్రవారం చేసిన ఆరోపణలపై రమేష్ తీవ్రంగా స్పందించారు ఈ విషయమై శనివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కృష్ణారావు విమర్శలను తిప్పి కొట్టారు ముఖ్యమంత్రి పై విమర్శలు చేసేటప్పుడు నోరు సంభాళిశీచుకుని మాట్లాడాలని హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తోందన్నారు ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి



ఓర్వలేకనే కృష్ణారావు ఇతర టిఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు బంగారు తెలంగాణ అంటూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదిన్నర లక్షల కోట్ల రూపాయలు అప్పులు రాష్ట్రం నెత్తిన పెట్టి పోయిందన్నారు. చెరువులు కుంటలు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు అక్రమ నిర్మాణాలకు కృష్ణారావు, అతని అనుచరులే ఆద్యులని రమేష్ ధ్వజమెత్తారు కేవలం హౌసింగ్ బోర్డ్ అభివృద్ధికి తాను 2 వేలకోట్ల రూపాయలు వెచ్చించానని కృష్ణారావు చెప్పడాన్ని రమేష్ ప్రశ్నించారు దీనిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమన్నారు కెపిహెచ్బి కాలనీలో ఒక స్కూలు ఒక ఆసుపత్రి కూడా కట్టలేక గత ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు స్కూల్ కోసం తెచ్చిన స్టీల్ సైతం టిఆర్ఎస్ నాయకులు అమ్ముకున్నారని రమేష్ ధ్వజమెత్తారు ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన కృష్ణారావు కూకట్పల్లికి ల్యాండ్ మార్క్ గా తను ఏం చేశాడో చూపించాలన్నారు తన 12 ఏళ్ల హయాంలో పేద ప్రజల కోసం కృష్ణారావు ఎన్ని ఇళ్లు కట్టించాడో చూపించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని రమేష్ పేర్కొన్నారు ఐటీ, పారిశ్రామిక, ఇతర ఉత్పాదకరంగాల్లో రాష్ట్రం ముందంజ వేసింది అన్నారు ఎల్ నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల్లో కరువు వస్తే దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటగట్టి టిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ వారిని మోసం చేయాలని చూస్తున్నారన్నారు కరువు నివారణ కోసం తాగునీరు సాగునీరు ఏర్పాటు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో కలిసి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారన్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం హౌసింగ్ బోర్డ్ లో 11 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని 400 ఇళ్ల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని రెండో విడతలో మరో మూడు వేల ఇళ్ళ నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని రమేష్ తెలిపారు. తాను, అధికారులు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి డివిజన్లో ప్రతిరోజు పర్యటిస్తున్నామని పేద ప్రజల సంక్షేమమే

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 08, 2026

రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రలు బట్టబయలు: గురుకుల విద్యార్థులకు 'కుక్కపేగు'

గుడ్డలు.. చేనేత కార్మికుల పొట్టకొడుతున్న సీఎం!
ప్రభుత్వ కక్కుర్తి.. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం!

హైదరాబాద్ నవంబర్ 7 జన తెలంగాణ

రీసైకిల్డ్, నాణ్యతా లోపించిన బేడీషీట్లు మరియు కార్పెట్లలో కోట్ల రూపాయల కుంభకోణం
చేనేత కార్మికుల పొట్ట కొట్టి, గుజరాత్ బాబులకు టెండర్ల కట్టబెట్టుడు దారుణం
హైకోర్టు తీర్పును తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ సంచలన ఆరోపణలు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన ముగిసి పూర్తిగా పోలీస్ రాజ్యం కొనసాగుతోందని, ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు బనాయించి అణచివేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమై, ఆఖరికి గురుకుల విద్యార్థులు, చేనేత కార్మికుల పొట్టకొట్టేలా అక్రమాలకు పాల్పడుతోందని ఆధారాలతో సహా బట్టబయలు చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ నేత రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.
1. పోలీసుల వేధింపులు – అక్రమ కేసులు:
పేదింటి బిడ్డ, విద్యార్థి ఉద్యమ నాయకుడు, మాజీ షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి జైలుపాలు చేయాలని చూశారు.
బిఆర్ఎస్ లీగల్ టీం పోరాడి ఆయనకు బెయిల్ తెప్పించింది.
ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకునే పోలీసులు.. ప్రభుత్వానికి తొత్తులుగా మారి అడ్డమైన కేసులు పెట్టడం మానుకోవాలని, లేదంటే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.
2) గురుకుల విద్యార్థుల బెడ్ షీట్లలో కోట్ల రూపాయల కుంభకోణం:
గురుకుల విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న వసతి సామగ్రిలో భారీ అవినీతి జరుగుతోంది. చేనేత కార్మికులు ఎంతో కష్టపడి తయారు చేసే నాణ్యమైన కార్పెట్లు, బెడ్ షీట్లను పక్కనబెట్టారు.
గుజరాత్ బేస్డ్ ప్రైవేట్ కంపెనీల (మఫత్లాల్ తదితర) ద్వారా రీసైకిల్డ్, నాణ్యత లేని పాత గుడ్డల వస్తువులను సరఫరా చేస్తూ కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారు.
కేవలం రూ.150 ఖరీదు చేసే నాసిరకం రీసైకిల్డ్ క్లాత్/కుక్కపేగుల లాంటి వస్తువులను రూ.400+ ధరలకు కొనుగోలు చేస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు.
3) రేవంత్ రెడ్డికి సవాల్ – "మీ మనవడికి, మీ కోటుకు సరిపోతాయా?":
పాత బట్టలను రీసైకిల్ చేసి తయారు చేసిన ఆ నాసిరకం బ్లాంకెట్లు, బెడ్ షీట్లను రేవంత్ రెడ్డి తన మనవడికి కప్పుతాడా? అని దాసోజు శ్రవణ్ నిలదీశారు.
రేవంత్ రెడ్డికేమో ఇంద్ర భవనాలు, పట్టు తివాచీలు కావాలి కానీ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ పేదింటి బిడ్డలకు మాత్రం కనీసం కాటన్ బెడ్ షీట్లు కూడా ఇవ్వరా అని మండిపడ్డారు.
అసెంబ్లీలో స్పీకర్ వేసుకునే ఖరీదైన కోట్ లాంటి గుడ్డలు గురుకుల పిల్లలకు ఇస్తున్నామని సీఎం చెప్పడం హాస్యాస్పదమని కావాలంటే ఆ టెయిలర్ బిల్లులు తాను ఇస్తానని, ఆ పాత గుడ్డలతో రేవంత్ రెడ్డి కోటు కుట్టించుకుంటాడా అని ఎద్దేవా చేశారు.
4) చేనేత కార్మికుల పొట్టకొడుతున్న సర్కార్:
టెస్కో (ఢాజూ) ద్వారా చేనేత కార్మికులకు కేటాయించాల్సిన టెండర్లలో కోత పెట్టి, సగం వాటాను గుజరాత్ కంపెనీలకు కట్టబెట్టారు.
ఇప్పటికే రాష్ట్రంలో 54 మంది చేనేత కార్మికులు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటే, వారిని ఆదుకోవాల్సింది పోయి గుజరాత్ గుత్తేదారులకు లబ్ధి చేకూరుస్తున్నారు.
హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చినా ప్రభుత్వం పట్టించుకోకుండా సెంట్రలైజ్డ్ పీఎంయూ (గ్రామీఖ) పేరుతో కమిషన్ల కక్కుర్తికి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఐఏఎస్ అధికారులు సవ్యసాశి ఘోష్ తదితరులు రేవంత్ రెడ్డి చెప్పుచేతుల్లో పనిచేస్తూ ఈ దోపిడీకి సహకరిస్తున్నారని ఆరోపించారు.
5) ఏక్తామాల్ పేరుతోనూ రియల్ ఎస్టేట్ దోపిడీ:
కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.200 కోట్ల విలువైన 'ఏక్తా మాల్' ప్రాజెక్ట్‌ను, లెదర్ లిట్ క్యాప్ వద్ద ఉన్న 6.5 ఎకరాల భూమిని అపర్ణ మరియు వంశీరామ్ బిల్డర్లకు కట్టబెట్టి దోచుకుంటున్నారని విమర్శించారు.
డిమాండ్లు:
హైకోర్టు తీర్పు ప్రకారం తక్షణమే రాబోయే టెండర్లన్నింటినీ టెన్‌కో (ఢాజూ) ద్వారానే కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలనీ
గురుకుల విద్యార్థులకు నాణ్యమైన చేనేత కార్పెట్లు, బెడ్ షీట్లను మాత్రమే అందించాలి.
సెంట్రలైజ్డ్ పీఎంయూ ప్రొక్యూర్మెంట్ పేరుతో జరుగుతున్న వేల కోట్ల రూపాయల కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి. అని పేర్కొన్నారు

పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకల్లో మంత్రి జూపల్లి
గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు రెండో విడత ఇళ్ల మంజూరు పత్రాల అందజేత

హైదరాబాద్ నవంబర్ 7 జన తెలంగాణ

ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేద కుటుంబాల జీవితాల్లో భరోసా నింపుతోందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కోడేరు మండల కేంద్రంలో 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారు ఆది బక్కమ్మ ఇంట్లో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి జూపల్లి దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. వారికి నూతన వస్త్రాలు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సొంతింటిలో పండుగ జరుపుకుంటున్న లబ్ధిదారుల ఆనందంలో పాలుపంచుకున్నారు. అనంతరం గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను మంత్రి జూపల్లి అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటివరకు 2,25,000 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మరో 1.90 లక్షల ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.40 వేల కోట్ల వ్యయంతో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు చెప్పారు.
లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తూ పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.
నిరుపేద కుటుంబాలకు సొంతింటిని సమకూర్చడం ద్వారా వారి జీవితాల్లో స్థిరత్వం, భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.
కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, నాగర్‌కర్నూల్ జిల్లా హౌసింగ్ పీడీ గోపాల్ నాయక్, వనపర్తి జిల్లా హౌసింగ్ పీడీ విఠోభా తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి అనువైన ప్రదేశం కొడంగల్ : =ూ=జు
ఇండస్ట్రియల్ హబ్ లో పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- గొప్ప పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దడం నా బాధ్యత, కల
- 2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణం పూర్తి చేస్తాం
- ఈ ప్రాంతంలో భావితరాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాల తోపాటు విద్యాసంస్థల ఏర్పాటు కోసం =ూ=జు ఎడ్యుకేషన్ హబ్

హైదరాబాదు నవంబర్ 7 జన తెలంగాణ



కొడంగల్: కొడంగల్ రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ (రేర్) ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధితో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణం పూర్తవుతుందని, విమానాశ్రయాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు.
ఇండస్ట్రియల్ హబ్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా దాదాపు వంద మంది పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమయ్యారు. కొడంగల్ పరిసర ప్రాంతాలు, హైదరాబాద్ విమానాశ్రయ ప్రాంతం, ఇతర పారిశ్రామిక క్లస్టర్లకు చెందిన ఏరోస్పేస్, రక్షణ రంగం, గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, రాగి, టెక్స్ టైల్, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక రంగాల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, వివిధ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.
రేర్ ఇండస్ట్రీయల్ హబ్ తోపాటు చీూ=× (చీవ్ఞశీతీఎశీట ూజూజుూతీవశ్రీ ==ముఎఅఅవం ఁ ×అటఝ్ఘీర్‌తీబఖ్‌బతీవ) పార్క్, ఎఎ=×ఎజు హబ్ , =×ాజు (=వస్త్రఅశీఅూశ్రీ ×అఎబర్‌తీఅవం ఁ ూఅూశ్రీశ్రీ జువ్‌వతీజూతీఅంవం) ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఈ ప్రాంతాన్ని గొప్ప పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దడం తన బాధ్యత మాత్రమే కాకుండా, తన కల అని తెలిపారు. "కొడంగల్ తోనే నా గుర్తింపు, ఆత్మ గౌరవం."
ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో అనువైన ప్రాంతమని, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు ఈ ఇండస్ట్రియల్ హబ్ లో నిర్మాణాలు చేపడుతుండడం, మరిన్ని పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు పరిశ్రమల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల తోపాటు విద్యాసంస్థల ఏర్పాటు కోసం 250 ఎకరాల్లో కొడంగల్ ఎడ్యుకేషన్ హబ్ రూపుదిద్దుకుంటున్నారు. రేడియల్ రోడ్ నిర్మాణంతో కేవలం 70 నిమిషాల్లో కొడంగల్ చేరుకునే అవకాశం ఉంటుందని, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టే ముందు మొదటిగా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇండస్ట్రియల్ పార్క్ ఎంత దూరంలో ఉందో చూస్తారని వివరించారు. రానున్న కాలంలో చందన్ వెల్లి, సీతారాంపూర్, పరిగి, కొడంగల్ ప్రాంతాలు గొప్ప పారిశ్రామిక అభివృద్ధికి నోచుకుంటాయని చెప్పారు.
కొడంగల్ అన్ని రకాలుగా అభివృద్ధికి అనువైన వ్యూహాత్మక ప్రాంతమని, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు తక్కువ దూరంలో ఉండడం విశేషమని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల వనరులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకోసం అధికారులు నిత్యం సహకరించడానికి అందుబాటులో ఉంటారన్నారు.
రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు జరుగుతుందని, టాటా టెక్నాలజీస్ సంస్థ సహకారంతో విద్యార్థులకు శిక్షణ అందుతుందన్నారు. అదే విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కోర్సులు అందించవచ్చని వివరించారు.

రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

ఈ దీపావళి ప్రతి ఇంట్లో చీకటిని పారద్రోలి వెలుగులు నింపాలి
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్: నవంబర్ 7 జన తెలంగాణ

దీపావళి పండుగ పురస్కరించుకుని ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.
అందరి ఇండ్లలో చీకట్లు తొలగి సుఖసంతోషాలు,విజయాలు వెల్లివిరియాలని,లక్ష్మీదేవి కటాక్షంతో ప్రతి కుటుంబం వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.
చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పెద్దల సమక్షంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ..సురక్షితంగా,పర్యావరణ హితంగా (గ్రీన్ క్రాకర్స్‌తో) ఈ దీపావళి వేడుకను జరుపుకోవాలన్నారు.

తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు.

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు

హైదరాబాద్ నవంబర్ 7 జన తెలంగాణ

చీకటిని చీల్చి వెలుగులు నింపే ఈ దీపాల పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త ఆశలను, ఆనందాలను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ పర్వదినం తెచ్చే దివ్య కాంతులు మీ ఇళ్లలో సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను, ఆర్థిక శ్రేయస్సును నింపాలి. మన సమాజంలో అన్యాయం, అసమానతలు తొలగిపోయి, అభివృద్ధి మరియు శాంతి వెల్లివిరియాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అందరం కలిసి సురక్షితంగా, పర్యావరణానికి మేలు చేసేలా ఆనందోత్సాహాల మధ్య ఈ దీపావళిని జరుపుకుందాం. మరోసారి రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు!

తమ్మిడికుంట ప్రారంభానికి సన్నాహాలు

-- ఎమ్మెల్యే గాంధీ గారితో చెరువు పునరుద్ధరణ పనులను పరిశీలన

హైదరాబాద్, నవంబర్ 07 : జన తెలంగాణ



మాదాపూర్లోని తమ్మిడికుంట ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నెల 11వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను శేరిలింగంపల్లి మీూ ఎ . గాంధీగారితో పాటు ఇతర అధికారులతో కలసి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గారు శనివారం పరిశీలించారు. సభా ప్రాంగణంతో పాటు.. చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు. చెరువు పునరుద్ధరణలో భాగంగా అక్కడ సమకూరిన సౌకర్యాలను తిలకించారు. చెరువులోకి ూూ ల ద్వారా నీటిని తరలించే ఏర్పాట్లను సమీక్షించారు. వర్షం పడితే శిల్పారామం పరిసరాలు నదుం లోతు నీళ్లు నిలబడేవని.. తమ్మిడికుంట చెరువు ఇన్లెట్ల అభివృద్ధితో ఈ ప్రాంతాలకు వరద ముప్పు తప్పిందని ఈ సందర్భంగా మీూ గాంధీ చెప్పారు. కొండాపూర్ పోలీస్ బెటాలియన్ నుంచి పెద్ద మొత్తంలో వచ్చే వరద చెరువుకు చేరేలా చూడాలని సూచించారు. అక్కడ ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలను పరిశీలించారు. చెరువు చుట్టూ నిర్మించిన బండ్, పాత్ వేపై నడిచారు. ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కూకట్పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, హైడ్రా అదనపు కమిషనర్లు ఆర్. సుదర్శన్ డి. ఆనందకుమార్ సైబరాబాద్ జాయింట్ ఎఱూ సంప్రీత్ సింగ్, ట్రాఫిక్ డీసీపీ రవికుమార్,అడిషనల్ డీసీపీ హనుమంత రావు, ఏసీపీ లు ఉమ మహేశ్వర్ రావు , శ్రీకాంత్ మాదాపూర్ ఎసిపి చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు ఈ పర్యటనలో ఉన్నారు.

దీపావళి వెలుగులు ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు నింపాలి :

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్ నవంబర్ 7 జన తెలంగాణ



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందని వివరించారు.
రాష్ట్ర ప్రజలతో పాటు వికారాబాద్ నియోజకవర్గ ప్రజలు కూడా దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.
దీపావళి కాంతులు ప్రతి ఇంటా సుఖసంతోషాలను నింపాలని, ప్రజల జీవితాలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, శాంతిసౌభాగ్యాలతో వెల్లివిరియాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆకాంక్షించారు.
పండుగ సంబరాల వేళ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, కాలుష్యానికి తావులేకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
చిన్నారులు, పెద్దలు అందరూ దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు.

నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతుంది

టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్

హైదరాబాద్ నవంబర్ 7 జన తెలంగాణ

. నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతుంది అని పేర్కొన్నారు
. చైర్మన్ లతో పాటు.. డైరెక్టర్ ల పదవులు కూడా భర్తీ
. పార్టీలో ఏం జరుగుతుంది అనేది అధిష్టానం కి నివేదిక ఇచ్చా అని
గవర్నర్ కోటా మీజ అభ్యర్థుల ఎంపిక పై ఇంకా చర్చ జరగలేదు
. అధిష్టానం ఒకప్పుడు ఉన్నట్టు లేదు.. నాయకుల పనితీరుపై ఎఐసిసి లో పెద్ద వ్యవస్థ పని చేస్తుంది అని పేర్కొన్నారు
. మూడు రోజులు పార్టీ కార్యక్రమాల నివేదిక డిల్లీకి వెళ్లకుంటే మెసేజ్ వస్తుంది
. రెండు ఎమ్మెల్సీ సీట్ల లో గెలుపు కోసం మంత్రులతో కలిసి ఎమ్మెల్యేలు నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారు అని అన్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రగతి ప్రస్థానం మరింత విజయవంతం కావాలి

సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధనలో ముఖ్యమంత్రి కృషి అభినందనీయం
సంక్షేమ పథకాలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్, నవంబరు 7: జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో, మరింత శక్తిసామర్థ్యాలతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడిగా ఆయన చేపడుతున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.

సామాజిక న్యాయానికి చారిత్రాత్మక ప్రాధాన్యం

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధమైన కార్యరూపం కల్పించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం, చిత్తశుద్ధి, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత ప్రత్యేకంగా ప్రశంసించదగినవని మంత్రి పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సామాజిక సమానత్వ సాధనలో కీలక అడుగులని అన్నారు.
దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం ప్రజాస్వామ్య పాలనలో సామాజిక బాధ్యతకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు.
విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, యువతకు అవకాశాల కల్పన వంటి కీలక రంగాల్లో తెలంగాణను ముందంజలో నిలిపేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషి రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని మంత్రి అన్నారు.
ముఖ్యంగా అణగారిన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన విద్యా వసతులు, ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సమాన అవకాశాల సాధనకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దార్శనిక నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు.
ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సేవలో ఆయన ప్రస్థానం విజయవంతంగా, స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని మంత్రి అడ్లూరి ఆకాంక్షించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 08, 2026

ఎఫఎంజీ ఇంటర్న్స్ నిరసనకు ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు

యువ వైద్యుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి: బుర్ర రాము గౌడ్

నవంబర్ 7: విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసి స్వదేశంలో వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్న ఎఫఎంజీ (ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్) ఇంటర్న్స్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాము గౌడ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఎఫఎంజీ ఇంటర్న్స్ తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. నిరసన కార్యక్రమానికి హాజరైన బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ.. విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసి దేశానికి తిరిగి వచ్చిన యువ వైద్యుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఇంటర్న్స్‌తో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. నిరసనకారులను అణచివేయడం కాకుండా వారి వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ఎఫఎంజీ ఇంటర్న్స్‌కు మద్దతుగా ఐఎంజీ ఇంటర్న్స్ కూడా ముందుకు రావడం అభినందనీయమని



పేర్కొన్నారు. ఎఫఎంజీ , ఐఎంజీ ఇంటర్న్స్ మధ్య ఐక్యత మరింత బలపడాలని, తెలంగాణలో జరుగుతున్న ఈ పోరాటానికి దేశంలోని ఇతర రాష్ట్రాల వైద్య ఇంటర్న్స్ కూడా సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు.

తెలంగాణలోనూ ఆప్ విధానాలు అమలు చేయాలి

ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాలు విద్య, వైద్యం, యువత సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని బుర్ర రాము గౌడ్ తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఢిల్లీలో, భగవంత్ మాన్ నాయకత్వంలో పంజాబ్‌లో అమలవుతున్న విధానాలను ప్రస్తావిస్తూ.. పంజాబ్‌లో వైద్య ఇంటర్న్స్‌కు సుమారు రూ.22 వేల స్టైపెండ్ అందిస్తున్నారని పేర్కొన్నారు. యువ వైద్యుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. యువ వైద్యులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఏర్పడటం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. ఇంటర్న్స్ ప్రతినిధులతో చర్చించి వారి సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎఫఎంజీ ఇంటర్న్స్ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, శాంతియుత నిరసన చేస్తున్న వారిపై ఎలాంటి వేధింపులకు పాల్పడకూడదని, ఎఫఎంజీ , ఐఎంజీ ప్రతినిధులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా ఎఫఎంజీ ఇంటర్న్స్ ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరింది. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకులు ఎం. శివాజీ, కొడంగల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొని నిరసన చేస్తున్న వైద్య ఇంటర్న్స్‌కు సంఘీభావం తెలిపారు. ఎఫఎంజీ , ఐఎంజీ ఇంటర్న్స్ ఐక్యతే వారి బలమని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు ఆమ్ ఆద్మీ పార్టీ వారికి అండగా నిలుస్తుందని బుర్ర రాము గౌడ్ స్పష్టం చేశారు.

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

పేదల ఇళ్లలో దీపావళి వెలుగులు నింపేందుకు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'
లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొననున్న మంత్రి పొంగులేటి

రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదని.. ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసా కల్పించే చిరునామా అని మంత్రి పేర్కొన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రూపొందించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యాచరణలో పెట్టి, అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంపై శనివారం నాడు సచివాలయంలో హౌసింగ్



అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ

మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసిందని వివరించారు. విడతలవారీగా ఆర్థిక సహాయం అందిస్తూ పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ లక్షలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు కేవలం నివాసాన్ని కల్పించడమే కాకుండా వారి కుటుంబాల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం, భవిష్యత్తుపై భరోసా నింపడమే ప్రభుత్వ అసలైన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అందులో భాగంగానే 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమానికి రూపకల్పన చేశామని తెలిపారు. పేదల ఇళ్లలో వెలుగులు నింపుతూ, వారి కుటుంబాలతో కలిసి పండుగ సంతోషాలను పంచుకోవాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం, కూసుమంచి మండలం పాలేరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దీపావళి వేడుకల్లో పాల్గొననున్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మమేకమై పండుగ సంబరాలను పంచుకోనున్నారు.

వరి ధాన్యం నిల్వకు రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోలు

తేమ పరీక్ష, శుభ్రపరచడం, ఆరబెట్టడం, నిల్వకు ఒకే ప్రాంగణంలో సదుపాయాలు
పౌర సరఫరాల సంస్థ ద్వారా నేరుగా, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటుకు రెండు నమూనాలు
సచివాలయంలో ప్రతిపాదనలను సమీక్షించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవంబర్ 7 : వరి ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో ఆరబెట్టి, నాణ్యతను కాపాడుతూ ఎక్కువ కాలం భద్రపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోల వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తోంది. శనివారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైలోల నిర్మాణం, నిర్వహణ, నిధుల సమీకరణపై సమీక్షించారు. పంట కోత తర్వాత నిల్వ నష్టాలను తగ్గించడం, మార్కెట్‌లో ధర అనుకూలించే వరకు రైతులు ధాన్యాన్ని భద్రపరచుకునే వీలు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.

ధాన్యం సైలోలోకి ఎలా చేరుతుంది?

ధాన్యాన్ని పెద్ద మొత్తంలో నేరుగా నిల్వ చేయగల భారీ ఉక్కు గిడ్డంగులే సైలోలు. ప్రతిపాదిత సైలో కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేసేందుకు తూకం వంతెనలు, తేమ, నాణ్యతను పరీక్షించేందుకు ప్రయోగశాల ఏర్పాటు చేయనున్నారు. కేంద్రానికి వచ్చిన ధాన్యంలో మట్టి, చెత్త వంటి మలినాలను శుభ్రపరిచే యంత్రాలతో తొలగిస్తారు. తేమ ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని డ్రయర్లతో ఆరబెట్టి, సురక్షిత నిల్వకు అనువైన స్థాయికి తేమను తగ్గిస్తారు.

ఆరబెట్టిన ధాన్యాన్ని యాంత్రిక పరికరాల సాయంతో నేరుగా ఉక్కు సైలోల్లోకి తరలించి నిల్వ చేస్తారు. ఈ పద్ధతిలో గోనె



సంచుల వినియోగం తగ్గుతుంది. నిల్వ సమయంలో ధాన్యం నాణ్యతను పరీక్షించేందుకు, పురుగుల బెడదను నియంత్రించేందుకు అవసరమైన ఏర్పాట్లనూ ప్రతిపాదించారు.

సైలోల ఏర్పాటుకు రెండు నమూనాలు

మొదటి నమూనాలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థల నుంచి రుణాలు సమీకరించి నేరుగా సైలోలను ఏర్పాటు చేయనుంది. రెండో నమూనాలో తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తించనున్న సుమారు 20 ప్రదేశాల్లో ప్రైవేటు పారిశ్రామికవేత్తలు సైలోలను ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తారు. పెట్టుబడులు ఆర్థికంగా ఆచరణీయమయ్యేందుకు పౌర సరఫరాల సంస్థ నిర్దిష్ట కాలానికి అద్దె చెల్లింపుల హామీ ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. సైలోల నిర్మాణ, నిర్వహణ వ్యయాలు, నిధుల సమీకరణ, అద్దె చెల్లింపు బాధ్యతలను అంచనా వేయాలని మంత్రి అధికారులను కోరారు.

తక్కువ వడ్డీకి ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అనువైన ప్రదేశాలను గుర్తించి, ఆర్థిక, సాంకేతిక నిపుణులతో సంప్రదించి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేయాలన్నారు.

మార్కెట్ ధర అనుకూలించినప్పుడు అమ్ముకునే వీలు

తాజాగా కోసిన వరి ధాన్యంలో సాధారణంగా సుమారు 25 శాతం తేమ ఉంటుందని మంత్రి వివరించారు. ఆరబెట్టే, భద్రంగా నిల్వ చేసే సదుపాయాలు లేక చాలామంది రైతులు అప్పటి మార్కెట్ ధరకే, కొన్నిసార్లు కోత ముగిసిన 24 గంటల్లోనే, ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. సైలో కేంద్రాల్లో శాస్త్రీయంగా ఆరబెట్టి నిల్వ చేసే వీలు కలిగితే రైతులు ధర అనుకూలించినప్పుడు ధాన్యాన్ని అమ్ముకోగలుగుతారని చెప్పారు.

ప్రీమియం వరి రకాల ధాన్యంలో తేమ సుమారు 25 శాతం ఉన్నప్పుడు క్వింటాలుకు రూ.3,500 నుంచి రూ.4,500 వరకు ధర పలుకుతోందని మంత్రి పేర్కొన్నారు. అదే ధాన్యాన్ని శాస్త్రీయంగా ఆరబెట్టి తేమను సుమారు 12 శాతానికి తగ్గిస్తే క్వింటాలుకు రూ.5,000 నుంచి రూ.5,500 వరకు ధర పలికే అవకాశం ఉందని వివరించారు. జేఎస్ఆర్, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ వంటి తెలంగాణ వరి రకాలకు దేశీయ, విదేశీ మార్కెట్లలో ఆదరణ పెరుగుతోందని, కొన్ని మార్కెట్లలో జేఎస్ఆర్ బియ్యం బాస్మతి కంటే అధిక ధర పలుకుతోందని మంత్రి పేర్కొన్నారు. ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ రాష్ట్రంలో ప్రధాన పంట అయిన వరికి మెరుగైన నిల్వ సదుపాయాలు కల్పించడం వ్యవసాయ రంగ వృద్ధికి, రాష్ట్ర జీడీపీ పెరుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న తెలంగాణ లక్ష్యానికీ ఇది తోడ్పడుతుందన్నారు. సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వకు ఆధునిక సైలోల ఏర్పాటు.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని భద్రంగా, నాణ్యత తగ్గకుండా నిల్వ చేసేందుకు ఆధునిక సైలోల ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఇందులో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

రాష్ట్రవ్యాప్తంగా సైలోల ఏర్పాటు సాధ్యాసాధ్యాలు, వాటి నిర్మాణానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ విధానాలు, నిర్మాణ వ్యయం తదితర అంశాలపై మంత్రి నిపుణులు, పౌర సరఫరాల శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సంబంధిత ఏజెన్సీల ప్రతినిధుల నుంచి సైలోల నిర్మాణం, నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సాధారణ గిడ్డంగులకు భిన్నంగా భారీ మొత్తంలో ధాన్యాన్ని నేరుగా నిల్వ చేసుకునే ఆధునిక ఉక్కు నిర్మాణాలే సైలోలు. ధాన్యం నిల్వకు ముందే శుభ్రపరిచే, ఆరబెట్టే సదుపాయాలను కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నారు. దీనివల్ల ధాన్యం నాణ్యతను ఎక్కువ కాలం కాపాడటంతో పాటు నిల్వ సమయంలో నష్టాలను తగ్గించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

సైలోల వినియోగం ద్వారా గోనె సంచుల అవసరాన్ని



తగ్గించడంతో పాటు ధాన్యం నిల్వకు అయ్యే ఖర్చులను కూడా గణనీయంగా తగ్గించవచ్చనే అంశాన్ని సమావేశంలో పరిశీలించారు. ఒక్కో సైలో కేంద్రంలో లక్ష టన్నుల (10 లక్షల క్వింటాళ్లు) ధాన్యాన్ని నిల్వ చేసే సామర్థ్యం కల్పించాలని ప్రతిపాదించారు. ఈ విధంగా రాష్ట్రంలో పది సైలో కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా మొత్తం 10 లక్షల టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థ మరింత ఆధునికీకరణ చెందడంతో పాటు నిల్వ సామర్థ్యం పెరగనుంది. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సురక్షితంగా భద్రపరిచేందుకు, నిల్వ నిర్వహణలో సామర్థ్యాన్ని పెంచేందుకు సైలోల ఏర్పాటు దోహదపడనుంది. ఈ సమీక్ష సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అదనపు డైరెక్టర్ రోహిత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి ప్రైవేటీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వ కుట్ర: మాదాసి రామమూర్తి

ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సహకరిస్తున్నాయని ఆరోపణ



సింగరేణి సంస్థను ప్రైవేటీకరించేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి ఆరోపించారు. శనివారం ఎయిటింక్లయిన్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రామగుండం ఓసీపీ--3లో అద్దె ప్రాతిపదికన ప్రైవేటు డ్రిల్లింగ్ యంత్రాన్ని తీసుకొచ్చి, నిర్వహణతోపాటు మరమ్మతులనూ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని పేర్కొన్నారు. రెండు డ్రిల్లింగ్ యంత్రాలను కాంట్రాక్టు పద్ధతిలో వినియోగించేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, మరో నాలుగు యంత్రాల కోసం ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వం, యాజమాన్యం చేపడుతున్న కాంట్రాక్టీకరణకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ సహకరిస్తున్నాయని విమర్శించారు.రామగుండం ఓసీపీ--1లో బండ, మట్టి తొలగింపు పనులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని అన్నారు. గతంలో 1,700 మంది కార్మికులు పనిచేసిన ఈ గనిలో ప్రస్తుతం వారి సంఖ్య 800కు తగ్గిందని పేర్కొన్నారు. ప్రైవేటీకరణతో కార్మికుల ఉపాధికి ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రణాళిక లోపం, విడిభాగాల కొరతతో వందల కోట్ల రూపాయల విలువైన భారీ యంత్రాలు నిరుపయోగంగా మారుతున్నాయని రామమూర్తి ఆరోపించారు. కూలెంట్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్, హైడ్రాలిక్ ఆయిల్, టైర్ల కొరతతో యంత్రాలు నిలిచిపోతున్నాయని తెలిపారు. కార్మికులు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ వారి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో యాజమాన్యం విఫలమైందని విమర్శించారు.సమావేశంలో కార్మిక నాయకులు భేతి చంద్రయ్య, మామిడి తిరుపతి, దాసరి శ్రీనివాస్, శశాంక్, బి.శ్రీనివాస్, నరేందర్, మహేందర్, పి.శ్రీనివాస్, దినేష్, దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన సింగిల్ విండో డైరెక్టర్ పవన్ నాయక్...



నాగర్ కర్నూల్ జిల్లా, ఉమ్మడి వెల్దండ మండల సింగిల్ విండో డైరెక్టర్ గా ఎంపికైన జేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కో ర్రావత్ పవన్ నాయక్ హైదరా బాద్ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నా రాయణరెడ్డి నివాసంలో ఆయన ను మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువాలతో ఘనంగా సన్మానిం చి, పూల మొక్క అందజేసి దీపా వళి పండుగ శు భాకాంక్షలు తెలి పారు. తనను డైరెక్టర్ గా నియ మించినందుకు పవన్ నాయక్ ఎమ్మెల్యేకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధ తతో నిర్వర్తిస్తూ, రైతుల సంక్షే మానికి, సింగిల్ విండో అభివృ ద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశా రు. నూతనంగా ఎంపికైన డైరె క్టర్లు మండల రైతాంగానికి మె రుగైన సేవలు అందించాలని, సహకార రంగాన్ని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే ఈ సంద ర్భంగా సూచించారు. అదేవి ధంగా నూతనంగా ఎన్నికైన సింగల్ విండో డైరెక్టర్లు కె.పుల్లయ్య, రామకృష్ణ, మల్లేష్ లు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మా నించి, అభినందనలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో గ్రామస్థులు సైదులు, వెల్జాల వెంకటేష్, భాస్కర్ రెడ్డి, శేఖర్, పరుశు రాం, శ్రీను, కిషన్ తదితరులు ఉన్నారు.

దీపావళి వెలుగులు ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలి: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రజల జీవితాల్లోని చీకట్లను తొలగించి, వారి బతుకుల్లో కొత్త వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందన్నారు.

దీపాల వెలుగులతో ఇళ్లను, పరిసరాలను అలంకరించుకుని రాష్ట్ర ప్రజలంతా ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దీపావళి కాంతులు ప్రతి ఇంటా సుఖసంతోషాలను నింపాలని, ప్రజల జీవితాలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, శాంతిసౌభాగ్యాలతో వెల్లివిరియాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

పండుగ సంబరాల వేళ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, కాలుష్యానికి తావులేకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్నారులు, పెద్దలు అందరూ సురక్షిత వాతావరణంలో దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 08, 2026

రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రలు బట్టబయలు: గురుకుల విద్యార్థులకు 'కుక్కపేగు'

గుడ్డలు.. చేనేత కార్మికుల పొట్టకొడుతున్న సీఎం!
ప్రభుత్వ కక్కుర్తి.. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం!

హైదరాబాద్ నవంబర్ 7

రీసైకిల్డ్, నాణ్యతా లోపించిన బేడీషీట్లు మరియు కార్పెట్లలో కోట్ల రూపాయల కుంభకోణం
చేనేత కార్మికుల పొట్ట కొట్టి, గుజరాత్ బాబులకు టెండర్ల కట్టబెట్టుడు దారుణం
హైకోర్టు తీర్పును తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ సంచలన ఆరోపణలు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన ముగిసి పూర్తిగా పోలీస్ రాజ్యం కొనసాగుతోందని, ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు బనాయించి అణచివేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమై, ఆఖరికి గురుకుల విద్యార్థులు, చేనేత కార్మికుల పొట్టకొట్టేలా అక్రమాలకు పాల్పడుతోందని ఆధారాలతో సహా బట్టబయలు చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ నేత రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

1. పోలీసుల వేధింపులు – అక్రమ కేసులు:

పేదింటి బిడ్డ, విద్యార్థి ఉద్యమ నాయకుడు, మాజీ షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి జైలుపాలు చేయాలని చూశారు.
బిఆర్ఎస్ లీగల్ టీం పోరాడి ఆయనకు బెయిల్ తెప్పించింది.
ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకునే పోలీసులు.. ప్రభుత్వానికి తొత్తులుగా మారి అడ్డమైన కేసులు పెట్టడం మానుకోవాలని, లేదంటే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

2) గురుకుల విద్యార్థుల బెడ్ షీట్లలో కోట్ల రూపాయల కుంభకోణం:

గురుకుల విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న వసతి సామగ్రిలో భారీ అవినీతి జరుగుతోంది. చేనేత కార్మికులు ఎంతో కష్టపడి తయారు చేసే నాణ్యమైన కార్పెట్లు, బెడ్ షీట్లను పక్కనబెట్టారు.
గుజరాత్ బేస్డ్ ప్రైవేట్ కంపెనీల (మఫత్లాల్ తదితర) ద్వారా రీసైకిల్డ్, నాణ్యత లేని పాత గుడ్డల వస్తువులను సరఫరా చేస్తూ కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారు.
కేవలం రూ.150 ఖరీదు చేసే నాసిరకం రీసైకిల్డ్ క్లాత్/కుక్కపేగుల లాంటి వస్తువులను రూ.400+ ధరలకు కొనుగోలు చేస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు.

3) రేవంత్ రెడ్డికి సవాల్ – "మీ మనవడికి, మీ కోటుకు సరిపోతాయా?":

పాత బట్టలను రీసైకిల్ చేసి తయారు చేసిన ఆ నాసిరకం బ్లాంకెట్లు, బెడ్ షీట్లను రేవంత్ రెడ్డి తన మనవడికి కప్పుతాడా? అని దాసోజు శ్రవణ్ నిలదీశారు.
రేవంత్ రెడ్డికేమో ఇంద్ర భవనాలు, పట్టు తివాచీలు కావాలి కానీ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ పేదింటి బిడ్డలకు మాత్రం కనీసం కాటన్ బెడ్ షీట్లు కూడా ఇవ్వరా అని మండిపడ్డారు.
అసెంబ్లీలో స్పీకర్ వేసుకునే ఖరీదైన కోట్ లాంటి గుడ్డలు గురుకుల పిల్లలకు ఇస్తున్నామని సీఎం చెప్పడం హాస్యాస్పదమని కావాలంటే ఆ టెయిలర్ బిల్లులు తాను ఇస్తానని, ఆ పాత గుడ్డలతో రేవంత్ రెడ్డి కోటు కుట్టించుకుంటాడా అని ఎద్దేవా చేశారు.

4) చేనేత కార్మికుల పొట్టకొడుతున్న సర్కార్:

టెస్కో (ఖాజూ) ద్వారా చేనేత కార్మికులకు కేటాయించాల్సిన టెండర్లలో కోత పెట్టి, సగం వాటాను గుజరాత్ కంపెనీలకు కట్టబెట్టారు.
ఇప్పటికే రాష్ట్రంలో 54 మంది చేనేత కార్మికులు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటే, వారిని ఆదుకోవాల్సింది పోయి గుజరాత్ గుత్తేదారులకు లబ్ధి చేకూరుస్తున్నారు.
హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చినా ప్రభుత్వం పట్టించుకోకుండా సెంట్రలైజ్డ్ పీఎంయూ (ఖావీఖ) పేరుతో కమిషన్ల కక్కుర్తికి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఐఏఎస్ అధికారులు సవ్యసాశి ఘోష్ తదితరులు రేవంత్ రెడ్డి చెప్పుచేతుల్లో పనిచేస్తూ ఈ దోపిడీకి సహకరిస్తున్నారని ఆరోపించారు.

5) ఏక్తామాల్ పేరుతోనూ రియల్ ఎస్టేట్ దోపిడీ:

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.200 కోట్ల విలువైన 'ఏక్తా మాల్' ప్రాజెక్ట్‌ను, లెదర్ లిట్ క్యాప్ వద్ద ఉన్న 6.5 ఎకరాల భూమిని అపర్ణ మరియు వంశీరామ్ బిల్డర్లకు కట్టబెట్టి దోచుకుంటున్నారని విమర్శించారు.

డిమాండ్లు:

హైకోర్టు తీర్పు ప్రకారం తక్షణమే రాబోయే టెండర్లన్నింటినీ టెన్‌కో (ఖాజూ) ద్వారానే కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలనీ
గురుకుల విద్యార్థులకు నాణ్యమైన చేనేత కార్పెట్లు, బెడ్ షీట్లను మాత్రమే అందించాలి.
సెంట్రలైజ్డ్ పీఎంయూ ప్రొక్యూర్మెంట్ పేరుతో జరుగుతున్న వేల కోట్ల రూపాయల కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలి. అని పేర్కొన్నారు

కృష్ణా--గుంటూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటి వరకు 322 ఆన్‌లైన్ దరఖాస్తులు రాక

పోలింగ్ కేంద్రం ఏర్పాటుపై ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



కృష్ణా--గుంటూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు ఆన్‌లైన్ ద్వారా మొత్తం 322 దరఖాస్తులు అందినట్లు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, మాచర్ల తహసీల్దార్ తెలిపారు. అందిన దరఖాస్తులన్నీ ప్రస్తుతం విచారణ దశలో ఉన్నాయని వెల్లడించారు. ఈ ఎన్నికలకు సంబంధించి మాచర్ల పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించే అంశంపై సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహసీల్దార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.
పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు సంబంధించి అవసరమైన అంశాలపై చర్చించి, తదుపరి చర్యల నిమిత్తం ప్రతిపాదనలు పంపాలని సమావేశంలో నిర్ణయించారు.

పారిశ్రామిక అభివృద్ధికి అనువైన ప్రదేశం కొడంగల్ : =ూ=జు ఇండస్ట్రియల్ హబ్ లో పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- గొప్ప పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దడం నా బాధ్యత, కల
- 2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణం పూర్తి చేస్తాం
- ఈ ప్రాంతంలో భావితరాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాల తోపాటు విద్యాసంస్థల ఏర్పాటు కోసం =ూ=జు ఎడ్యుకేషన్ హబ్

హైదరాబాదు నవంబర్ 7



కొడంగల్: కొడంగల్ రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ (రేర్) ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధితో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణం పూర్తవుతుందని, విమానాశ్రయాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు.
ఇండస్ట్రియల్ హబ్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా దాదాపు వంద మంది పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమయ్యారు. కొడంగల్ పరిసర ప్రాంతాలు, హైదరాబాద్ విమానాశ్రయ ప్రాంతం, ఇతర పారిశ్రామిక క్లస్టర్లకు చెందిన ఏరోస్పేస్, రక్షణ రంగం, గ్రీన్ టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, రాగి, టెక్స్ టైల్, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక రంగాల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, వివిధ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.
రేర్ ఇండస్ట్రీయల్ హబ్ తోపాటు చీూ=× (చీవ్ఇశీతీఎశీట ూజూజుఖుతీవశ్రీ ==ఝుఎఅవంం డ ×అటఝీర్‌తీబష్‌బతీవ) పార్క్, ఎఎ=×ఎజు హబ్ , =×ూజు (=వస్త్రఅశీఝుశ్రీ ×అఎబర్‌తీఅవం డ ూఝుశ్రీశ్రీ జువ్‌వతీజూతీఅంవం) ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ఈ ప్రాంతాన్ని గొప్ప పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దడం తన బాధ్యత మాత్రమే కాకుండా, తన కల అని తెలిపారు. "కొడంగల్ తోనే నా గుర్తింపు, ఆత్మ గౌరవం."
ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో అనువైన ప్రాంతమని, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు కంపెనీలు ఈ ఇండస్ట్రియల్ హబ్ లో నిర్మాణాలు చేపడుతుండడం, మరిన్ని పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు పరిశ్రమల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాల తోపాటు విద్యాసంస్థల ఏర్పాటు కోసం 250 ఎకరాల్లో కొడంగల్ ఎడ్యుకేషన్ హబ్ రూపుదిద్దుకుంటున్నారు.
రేడియల్ రోడ్ నిర్మాణంతో కేవలం 70 నిమిషాల్లో కొడంగల్ చేరుకునే అవకాశం ఉంటుందని, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టే ముందు మొదటిగా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇండస్ట్రియల్ పార్క్ ఎంత దూరంలో ఉందో చూస్తారని వివరించారు. రానున్న కాలంలో చందన్ వెల్లి, సీతారాంపూర్, పరిగి, కొడంగల్ ప్రాంతాలు గొప్ప పారిశ్రామిక అభివృద్ధికి నోచుకుంటాయని చెప్పారు.
కొడంగల్ అన్ని రకాలుగా అభివృద్ధికి అనువైన వ్యూహాత్మక ప్రాంతమని, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు తక్కువ దూరంలో ఉండడం విశేషమని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల వనరులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకోసం అధికారులు నిత్యం సహకరించడానికి అందుబాటులో ఉంటారన్నారు.
రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు జరుగుతుందని, టాటా టెక్నాలజీస్ సంస్థ సహకారంతో విద్యార్థులకు శిక్షణ అందుతుందన్నారు. అదే విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కోర్సులు అందించవచ్చని వివరించారు.

ఒంటిమిట్టలో టీడీపీ విజయోత్సవ సంబరాలు

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో శనివారం రాత్రి మండల



టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఒంటిమిట్ట కోదండరామాలయం వెనుక విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీ నేతలు బాణాసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, ఎస్వీ రమణ, నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

19వ వార్డు విజేత బండ్ల అనురాధ దంపతులకు అభినందనలు తెలిపిన యాగంటి మల్లిఖార్జునరావు



ఇటీవల జరిగిన మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డు నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి, అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిన బండ్ల అనురాధను, ఆమె భర్త బండ్ల బ్రహ్మంను టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అభినందించారు. ఈ సందర్భంగా శనివారం యాగంటి మల్లికార్జున రావు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన బండ్ల అనురాధ దంపతులను ఆయన శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి విజయ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 19వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ విజయం ప్రజల ఆశీర్వాదానికి, తెలుగుదేశం పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందాలని బండ్ల అనురాధ దంపతులకు ఆకాంక్షించారు.

చిన్న వయసులో తెలుగుదేశం పార్టీ ఎం.పీ.టీ.సీ, లు గెలుపొందారు

పెద్ద ఓ రం పాడు కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి టిడిపి ఎంపీటీసీ గెలుపు,
చెన్నరాజుపోడు సుంకేసుల. కై రూ న్ టిడిపి గెలుపు





ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు ఎంపీటీసీ గెలుపొందిన కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి చిన్న వయస్సులో అనే ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై సీనియర్ రాజకీయ నాయకులతో పోటీపడి గెలుపొందారు
చెన్నరాజుపోడు ఎంపీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై సుంకేసుల కై రూ న్ చిన్న వృత్తిలోనే ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ బీఫామ్ తో సీనియర్ రాజకీయ కుటుంబంతో తలపడి గెలుపొందారు పెద్ద ఊరంపాడు ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ నూతన ఎంపీటీసీ కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంపీటీసీగా గెలిపించిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని ప్రజలు ఆశీర్వదించి గెలిపించిన వారందరికీ ప్రత్యేక దీపావళి శుభాకాంక్షలు ద్వారా కృతజ్ఞతలు తెలిపారు
చెన్నరాజుపోడు నూతన ఎంపీటీసీ గా గెలుపొందిన సుంకేసుల కై రూ న్ చెన్నరాజుపోడు ఎంపీటీసీ పరిధిలోని గ్రామ ప్రజలందరికీ నూతన ఎంపీటీసీగా ప్రత్యేక దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీగా గెలిపించిన ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామములోని ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని గ్రామ అభివృద్ధిని అన్ని విధాల అభివృద్ధి చేద్దామని ప్రజలందరికీ నూతన తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ సుంకేసుల కై రూ న్ ప్రత్యేక దీపావళి శుభాకాంక్షలు ద్వారా ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

పశువేమంల గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా ఉద్దేశం : శర్క కృష్ణ పద్మ



ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తల్లి గారైన జూలకంటి దుర్గాంబ ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుండి కృష్ణ పద్మ టీడీపీ పార్టీ కి కట్టుబడి ఉన్నామని కృష్ణ పద్మ తెలిపారు. గతంలో. 2019లో నాకు సర్పంచ్ గా నిలబడే వచ్చింది. అప్పట్లో ఉన్న పెద్ద మనుషులు గా చెలామణి అవుతున్న నాయకులు కొంతమంది కలిసి ఈ ఒక్క సారి దోసపాటి అంజయ్య ని సర్పంచ్ గా పెడదాం, నీకు రెండు సంవత్సరాలు సర్పంచ్ పదవి ఇస్తామని, ఇవ్వకుండా మోసం చేశారని, కానీ ఏ రోజు కూడా నిరుత్సాహ పడకుండా తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగుతున్నాం, మా ముఖ్య ఉద్దేశం పశువేముల గ్రామాన్ని అభివృద్ధి చేయడమే అన్నారు.

నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతుంది

టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్

హైదరాబాద్ నవంబర్ 7 జన తెలంగాణ

. నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతుంది అని పేర్కొన్నారు
. చైర్మన్ లతో పాటు.. డైరెక్టర్ ల పదవులు కూడా భర్తీ
. పార్టీలో ఏం జరుగుతుంది అనేది అధిష్టానం కి నివేదిక ఇచ్చా అని గవర్నర్ కోటా మీజ అభ్యర్థుల ఎంపిక పై ఇంకా చర్చ జరగలేదు
. అధిష్టానం ఒకప్పుడు ఉన్నట్టు లేదు.. నాయకుల పనితీరుపై ఎఐసిసి లో పెద్ద వ్యవస్థ పని చేస్తుంది అని పేర్కొన్నారు
. మూడు రోజులు పార్టీ కార్యక్రమాల నివేదిక డిల్లీకి వెళ్లకుంటే మెసేజ్ వస్తుంది
. రెండు ఎమ్మెల్సీ సీట్ల లో గెలుపు కోసం మంత్రులతో కలిసి ఎమ్మెల్యేలు నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారు అని అన్నారు

కుక్కను తప్పించబోయి స్కూటర్‌పై నుంచి కిందపడి హెడ్ కానిస్టేబుల్ మృతి

పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ అవుట్‌పోస్ట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కొల్లిపర బాలస్వామి (60) మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన బాలస్వామి ఈ ఏడాది నుంచే మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ అవుట్‌పోస్ట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పట్టణంలోని 36వ వార్డు లోని రామప్ప గుడి సమీపంలో నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో తన నివాసం నుంచి స్కూటర్ పై విధులకు బయలుదేరారు. మార్గమధ్యలో అకస్మాత్తుగా ఓ కుక్క స్కూటర్‌కు అడ్డురావడంతో దానిని తప్పించే ప్రయత్నంలో ఒక్కసారిగా బ్రేక్ వేశారు. దీంతో స్కూటర్ అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో ఆయన తల వెనుక భాగంలో తీవ్ర గాయాలయ్యాయి.
ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, బాలస్వామిని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునేలోపే మార్గమధ్యంలో ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది మృతితో

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఎస్.ఐ.ఆర్-2026 జాబితాలో చోటు పొందని ఓటర్లకు మరో అవకాశం కల్పించాలి,

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 జాబితాలో చోటు పొందని అర్హత గల ఓటర్లకు మరొక అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, డూప్లికేట్ కేటగిరీలలో గుర్తించబడి, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని ఓటర్లకు తుది ఓటరు జాబితాలో పేరు చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో అర్హులైన ఓటర్ల జాబితాను ప్రదర్శించాలని, ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను సంప్రదించి, ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి వాటిని సమర్పించే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే నివాసం మారకుండా ఉన్న ఓటర్లు సంబంధిత ప్రకటనతో పాటు ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించవచ్చని, రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన వారు కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఈ ఎస్ ఐ నెట్ యాప్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రతి అర్హులైన ఓటరుకు అవకాశం కల్పించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 21వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని తెలిపారు.

ఎ.ఎస్.డి.డి. కేటగిరీలలో గుర్తించబడి ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని ఓటర్లకు మరో అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనుబంధం ఎ ద్వారా ఓటర్లు తమ పేరు, ఓటరు గుర్తింపు సంఖ్య, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తదితర సమాచారంతో కూడిన ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, అనుబంధం బి ద్వారా గతంలో ఎన్యుమరేషన్ ఫారం సమర్పించలేకపోయినా, ప్రస్తుతం అదే చిరునామాలో నివసిస్తున్న ఓటర్లు ఫారం సమర్పించలేకపోయిన కారణాన్ని వివరిస్తూ ఈ ప్రకటన పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. అనుబంధం సి ద్వారా రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారిన ఓటర్లు తమ పాత చిరునామా, కొత్త చిరునామా, అసెంబ్లీ నియోజకవర్గ వివరాలతో పాటు నివాస ధ్రువీకరణ పత్రాన్ని జతచేసి ఈ ప్రకటన పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. సంబంధిత ఈ ఆర్ ఓ/ఏ ఈ ఆర్ ఓ/బి ఎల్ ఓ అధికారులకు ఈ పత్రాలను సమర్పించవచ్చని, యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో కొత్త నమోదు కోసం ఫారం-6 సమర్పించిన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం సమర్పించవలసిన అవసరం లేదని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించేలా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని, ఈ ప్రక్రియను మీరు నేత గదువులోగా పూర్తి చేయాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో 1.15 లక్షల మంది ఎ.ఎస్.డి.డి. ఓటర్లను గుర్తించడం జరిగిందని, సంబంధించిన జాబితాలను ఇప్పటికే సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందించడం జరిగిందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించే ప్రక్రియపై జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, గడువు పొడిగింపు, దరఖాస్తుల సమర్పణ విధానంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎ ఎస్ డి డి జాబితాలో ఉన్న ఓటర్లను సంప్రదించి, వారికి అనుబంధ ఫారాలను అవసరాన్ని బట్టి ప్రకటన పత్రాల సమర్పణ విధానాన్ని వివరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు తుది ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌గా జనగాని ప్రవీణ్ గౌడ్

ఎల్కతుర్తి మండల కన్వీనర్‌గా గోడిశాల అర్జున్ గౌడ్



తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) హనుమకొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా జనగాని ప్రవీణ్ గౌడ్, ఎల్కతుర్తి మండల కన్వీనర్‌గా గోడిశాల అర్జున్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సంఘానికి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపిన ప్రవీణ్ గౌడ్, అర్జున్ గౌడ్‌లు సంఘం అభివృద్ధికి, గీత కార్మికుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.

పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంలో వేగం పెంచాలి,

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి, ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ జి.ఓ. నెం. 76 క్రింద వచ్చిన దరఖాస్తుల పురోగతి, జి.ఓ. నెం. 59 దరఖాస్తుల పరిష్కారం, భూసేకరణ ప్రక్రియ, భూ భారతి ఫైళ్ల పరిష్కారం, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. ఆయా అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఫైళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ సంబంధిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై కమిషనర్ క్షేత్రస్థాయి తనిఖీలు.. అధికారులకు కీలక ఆదేశాలు

చెత్త తొలగింపు నుంచి రోడ్ల మరమ్మతుల వరకు నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరిక

ఉప్పల్ సర్కిల్‌లో పౌర సేవలపై ప్రత్యేక పర్యవేక్షణ.. రాంకీ సిబ్బందికి దిశానిర్దేశం





నగరంలో పారిశుద్ధ్యం, రహదారుల భద్రత, పౌర మౌలిక సదుపాయాల మెరుగుదలకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశించారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో కమిషనర్ పర్యటించి వివిధ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు, రహదారులు, వీధి దీపాలు, ఇతర పౌర సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు, రాంకీ సంస్థ ప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు.

రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త తొలగింపు కేంద్రాలను పూర్తిస్థాయిలో శుభ్రం చేసి, నిర్ణీత సమయంలో చెత్తను తరలించాలని ఆదేశించారు. చెత్త తొలగించిన అనంతరం ఆయా ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ప్రతిరోజూ చెత్త తొలగింపు కేంద్రాలను పర్యవేక్షించడంతో పాటు పనులు పూర్తయినట్లు ధ్రువీకరించిన నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు.

పారిశుద్ధ్య కార్మికుల గైర్హాజరుపై దృష్టి సారించి, అవసరమైన మేరకు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లు, నాలాల కంచెల వెంట పెరిగిన పిచ్చిమొక్కలు, పొదలను తొలగించాలని సూచించారు. వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, పగటిపూట అనవసరంగా వీధి దీపాలు వెలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనుమతులు లేని నిర్మాణాలు, ఆక్రమణలను నిబంధనల ప్రకారం తొలగించాలని, రహదారుల అంచుల్లో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను వెంటనే తరలించాలని ఆదేశించారు. నాలా పరిసర ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న గుంతల పూడ్చివేత, రోడ్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

పౌర సేవల్లో స్పష్టమైన మార్పు కనిపించేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలని కమిషనర్ పేర్కొన్నారు. వివిధ విభాగాల మధ్య సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా జవాబుదారీతనంతో వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ, సకాలంలో చర్యలు, మెరుగైన పౌర మౌలిక సదుపాయాలే లక్ష్యంగా మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపడుతున్నట్లు ఈ తనిఖీ ద్వారా స్పష్టమవుతోంది.

దివ్యాంగుల సాధికారత కృషికి రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు దరఖాస్తుల స్వీకరణ,

జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్,



దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారతకు విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు ప్రభుత్వం అందించే రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, ఈ సందర్భంగా దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారత కోసం విశేష కృషి చేసిన ఉత్తమ వ్యక్తులు స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర స్థాయి పురస్కారాలను ప్రధానం చేసి సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, సేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు విధానం, నమూనా, పురస్కారాలకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాల కొరకు అధికారిక వెబ్‌సైట్ https://depwdsctgp.telangana.gov.in లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్దేశిత నమూనాలో అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి ఈ నెల 16వ తేదీలోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

కరువు దెబ్బకు ఎండిన వరి పంటలు.. క్షేత్రస్థాయిలో పంట నష్టం నమోదు



నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో మండల పరిధిలోని శర్భాపురం రెవెన్యూ పరిధిలో కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఎండిపోయిన వరి పంటల నమోదు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. కరువు పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేశారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ పరిధిలోని పంట పొలాలను సందర్శించి వరి పంటల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. కరువు ప్రభావంతో పంటలు ఏ మేరకు దెబ్బతిన్నాయి ఎన్ని ఎకరాల్లో పంట నష్టం జరిగింది తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత పంట నష్ట వివరాలను ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేశారు.

కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులకు జరిగిన పంట నష్టాన్ని అధికారికంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితులు తెలియజేయడానికి ఈ పంటల నమోదు కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రైతుల పొలాలను పరిశీలించి పంటల స్థితిగతులను నమోదు చేయడంతో పాటు సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో శర్భాపురం గ్రామ సర్పంచ్ నడింపల్లి యాదగిరి గౌడ్ నామ నాయక్ తండా సర్పంచ్ వడిత్య రాజేందర్ పాల్గొన్నారు. అలాగే రైతులు ఎడుదోడ్ల వెంకట్ రెడ్డి, అడెపు సతీష్ ముదిరాజ్ ఆకులపల్లి లింగస్వామి తదితరులు పాల్గొని తమ పంటల పరిస్థితిని అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులు కరువు కారణంగా వరి పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. పంట నష్టాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని అర్హత ఉన్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పంటల నష్టం నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) గణేష్ గౌడ్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి నిర్వహించారు. పంటల పరిస్థితిని పరిశీలించి రైతులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేశారు

కేసును పునర్విచారణ చేయండి నా కొడుకును విడిపించండి అని వేడుకుశీటున్న ఓ తండ్రి ఆవేదన.





మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని లింగ్యా తండాలో ఇటీవల "ఇద్దరు పిల్లలతో బావిలోకి దూకి వివాహిత ఆత్మహత్య " కేసులో తమకు అనుమానాలు ఉన్నాయని వివాహిత భర్త తండ్రి బానోత్ బాబూలాల్ కురవి పోలీస్ స్టేషన్లో పిటిషన్ దాఖలు చేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తాము పుట్టుకతో కురవి మండలం లింగ్యా తండాలోనే నివసించినా జీవనోపాధి కోసం ప్రస్తుతం హైదరాబాద్ లో నివసిస్తున్నామని, ఇటీవల తమ కోడలు తమ మనువడు మనవరాలిని తీసుకొని బావిలో పడి చనిపోగా అక్కడ విచారణ చేపట్టిన సమయంలో తాము లేమని ఇటీవల తమ కొడుకు తప్పిదం లేకున్నా అక్కడి గ్రామ పెద్దమనుషులు మరికొందరితో కలసి తమ కుమారుడిపై తప్పుడు విషయాలు చెప్పి అకారణంగా జైలుపాలు చేశారని తాము జిల్లా ఎస్పీ గారిని, డీఎస్పీ గారిని, సీఐ గారిని కలసి తమ గోడు వెళ్ళబోసుకుని కేసును పునర్విచారణ చేసి దోషులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని,తన కొడుకుకు భార్య ఇద్దరు పిల్లలు మరణించి మానసిక క్షోభ అనుభవిస్తుండగా ఇప్పుడు ఉన్న ఒక్క కూతురుకు కూడా తండ్రి ప్రేమ లేకుండా చేస్తున్నారని పోలీస్ అధికారులు తమకు న్యాయం చేస్తారని నమ్మకం తమకుందని చివరికి న్యాయం గెలుస్తుందని బానోత్ బాబూలాల్ ఆవేదన వ్యక్తం చేస్తూ తమకు న్యాయం జరిగే వరకూ తమ న్యాయ పోరాటం ఆగదని తెలిపారు.

ప్రజా శ్రేయస్సులో భాగంగా బియ్యం ధరల నియంత్రణ,

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



ప్రజా శ్రేయస్సులో భాగంగా ప్రభుత్వం బియ్యం ధరల నియంత్రణ చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని బెల్లంపల్లి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. న్యూ రైస్ బ్యాగ్ ను 1 వేయి 326 రూపాయలు, పాత బియ్యంను 1 వేయి 612 రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ బియ్యం బస్తా 1 వేయి 872 రూపాయలు, జై శ్రీరామ్ పాత బియ్యం 2 వేల 28 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపాలని నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం నవంబర్ 08, 2026



అందుకే తెలుగులోకి ధైర్యంగా అడుగుపెట్టా!

మంచి కథల్లో భాగం కావాలన్న ఆలోచన తప్ప... మిగతా విషయాలేవీ నన్ను ప్రభావితం చేయవని చెబుతున్నారు యువ కథానాయిక అనస్వర రాజన్. మలయాళంలో పలు విజయవంతమైన చిత్రాలతో మెరిసిన ఈమె... 'ఛాంపియన్' సినిమాతో తెలుగులో సందడి చేశారు. ఆ తర్వాత ఆమె పలు కీలకమైన సినిమాల్లో అవకాశాల్ని సొంతం చేసుకున్నారు. కొత్త కథానాయకుడు అనీష్‌తో కలిసి ఆమె నటించిన 'ఇట్లు అర్జున' ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకొస్తోంది.

సూర్య - ధనుష్ ఓ మల్టీస్టారర్?



ఇద్దరు అగ్రతారలు ఒకే చిత్రంలో తెరపై సందడి చేస్తే థియేటర్ల దగ్గర పండగ వాతావరణమే. అలాంటి మల్టీస్టారర్ చిత్రాల కోసం సినీ ప్రేమికులు ఎంతో ఎదురుచూస్తుంటారు. ఈ నేపథ్యంలోనే కథానాయకులు సూర్య, ధనుష్‌ల కాంబోలో ఓ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుందంటూ తమిళ చిత్రవర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిని ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కించనున్నారట.

"మణిరత్నం ఇద్దరు అగ్ర కథానాయకుల కోసం ప్రత్యేకంగా ఒక స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. దీనికోసం ఆయన సూర్య, ధనుష్‌లను సంప్రదించగా.. వారు కూడా సానుకూలంగా స్పందించారు. అన్నీ ఓ కొలిక్కి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్ట్‌ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంద"ని సన్నిహిత వర్గాల సమాచారం. గతంలోనూ సూర్య... మణిరత్నంల కాంబోలో ఓ చిత్రం రానున్నట్లు వార్తలొచ్చాయి. మణిరత్నం ప్రస్తుతం విజయ్ సేతుపతి, సాయిపల్లవి జంటగా రూపొందుతున్న 'ఇంజివెల్లం'కి దర్శకత్వం వహిస్తున్నారు.

సిద్ధుకి జంటగా నయన్!



యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ కొత్త కబురు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో ఓ కొత్త సినిమాకి శ్రీకారం చుట్టనున్నారు. ఈ చిత్రంతో సుకుమార్ శిష్యుడు బాబీ దర్శకుడిగా పరిచయం కానున్నట్లు తెలిసింది. ఇప్పుడీ సినిమా కోసం కథానాయికగా నయన్ సారిక పరిశీలనలో ఉందని సమాచారం. 'క', 'ఆయ్' లాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించారు నయన్. ఇప్పుడామె సిద్ధుకి జోడీగా కనిపించనుండటం దాదాపు ఖాయమైనట్లేనని.. ఈ నెల రెండో వారంలోనే ఈ చిత్రం లాంఛనంగా మొదలు కానుందని తెలుస్తోంది. ఇక సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ వెబ్‌సిరీస్ చేస్తుండగా.. అది వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే స్వరూప్ ఆర్ఎన్‌జే దర్శకత్వంలోనూ ఓ సినిమా చేస్తున్నట్లు గతంలో



కమల్ హాసన్ కొత్త చిత్రం.. టైటిల్ ఇదే!

అగ్రనటుడు కమల్‌హాసన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఎస్.యు.అరుణ్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'సాండియార్' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. కమల్‌హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కథలు రాస్తున్నా.. రెండు మూడేళ్లలో

డైరెక్టర్‌గా: రణ్‌బీర్ కపూర్



నితేశ్ తివారీ 'రామాయణ' తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్ . నటుడిగా మరో పదేళ్లే కొనసాగుతానని, ఆ తర్వాత దర్శకత్వంపై పూర్తిస్థాయిలో దృష్టి పెడతానని తాజాగా ఆయన తెలిపారు. ఇప్పటికే ఓ కథ రాయడం ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రణ్‌బీర్.. పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

"రెండు మూడేళ్లలో డైరెక్టర్‌గా తొలి అడుగు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా. దర్శకుడిగా ఓ కథను తెరపై ఆవిష్కరించడం ఎంతో గొప్ప అనుభూతినిస్తుంది. నా తొలి చిత్రం ఏ జానర్‌లో ఉంటుందో ఇప్పుడే చెప్పలేను. 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్', 'ఇట్స్ ఏ వండర్‌ఫుల్ లైఫ్', రాజ్‌కుమార్ హిరాణీ సినిమాల తరహాలో అందరికీ నచ్చే కుటుంబ కథాచిత్రాన్ని రూపొందించాలని ఉంది" "నేను సంవత్సరంలో 100-125 రోజులు మాత్రమే పని చేస్తాను. కథలు రాయడానికి చాలా సమయం ఉంటుంది. నటుడిగా మరో పదేళ్లే కొనసాగుతానేమో. దర్శకత్వం వైపు మళ్లాలని ఉంది. నన్ను నేను హీరోగా పెట్టుకుని సినిమా తీయాలనే ఆలోచన లేదు. 'బ్రహ్మాస్త్ర 2', 'యానిమల్ 2', 'రామాయణ: పార్ట్ 2' పూర్తి చేసి రెండుమూడేళ్లలో నా తొలి చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లాలని అనుకుంటున్నా" అని ఆయన వెల్లడించారు. దర్శకత్వంపై ఆసక్తిని రణ్‌బీర్ గతేడాది తన పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఇన్‌స్టాగ్రామ్ లైవ్‌లోనూ వెల్లడించారు. సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం రణ్‌బీర్.. సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ అండ్ వార్'లో అలియాభట్, విక్కీ కౌశల్‌తో కలిసి నటిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

దీపావళి.. పెద్దయ్యాక ఆలోచనా విధానం మారుతుంది: అడివి శేష్



వయసు పెరుగుతున్న కొద్దీ పండగలను చూసే విధానం మారుతుందంటున్నారు నటుడు అడివి శేష్ . చిన్నతనంలో దీపావళి అంటే సందడి, టపాసులు, కొత్త బట్టలు, పిండి వంటకాలతో వేడుకగా ఉండేదని.. ఇప్పుడు మాత్రం కుటుంబ సభ్యులందరితో కలిసి సమయం గడపడంలోనే అసలైన ఆనందాన్ని వెతుక్కుంటున్నానని చెప్పారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. దీపావళి వేడుకలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. "చిన్నతనంలో దీపావళి అంటే చుట్టూ జరిగే సందడి, వెలుగులు, వేడుకలే గుర్తొచ్చేవి. వయసు పెరిగే కొద్దీ పండగలోని అసలైన ఆనందం మన చుట్టూ ఉన్న మనుషుల్లోనే ఉందని అర్థమైంది. మనకిష్టమైన వాళ్లంతా ఇంట్లో, సంతోషంగా, ఆరోగ్యంగా ఉండటమే అసలైన విలాసం. జీవితంలో ఎన్నో పనులతో బిజీ అయిపోతాం. ఒక్కో ప్రాంతానికి వెళ్లిపోతుంటాం. అలాంటప్పుడు కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరిన క్షణాలు ఎంతో విలువైనవిగా అనిపిస్తాయి. చిన్నప్పుడు పండగ ఎందుకు సెలెబ్రేట్ చేసుకుంటున్నామనే విషయం గురించి పెద్దగా ఆలోచించేవాళ్లం కాదు. చుట్టూ ఉండే సందడిని ఆస్వాదించేవాళ్లం. కానీ, పెద్దయ్యాక ఆలోచనా విధానం మారుతుంది" అని ఆయన పేర్కొన్నారు. "టపాసుల శబ్దాల వల్ల మూగజీవాలు తీవ్ర ఇబ్బందికి గురవుతాయి. భయపడతాయి. అందుకే నేను టపాసులు కాల్చడం కంటే దీపాలు వెలిగిస్తూ పండగ చేసుకోవడానికి ఇష్టపడతా. వేడుకల్లో ఉత్సాహం తగ్గదు. సెలెబ్రేట్



'మహాకాళి' గీతాలాపన

'హను-మాన్' సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. ఇప్పుడాయన సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న కొత్త చిత్రం 'మహాకాళి'. టైటిల్ పాత్రను శ్రియా రెడ్డి పోషించగా.. భూమి శెట్టి, అక్షయ్ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించారు. పూజ అపర్ణ కొల్లూరు తెరకెక్కించారు. రివాజ్ రమేశ్ దుగ్గల్ నిర్మాత. ప్రశాంత్ వర్మ షో రన్నర్‌గా వ్యవహరించారు. ఈ సినిమా వచ్చే సంక్రాంతి సందర్భంగా జనవరి 8న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా "అయిగిరి నందిని" గీతాన్ని విడుదల చేశారు. ఈ పాటలో మహాకాళి అమ్మవారిగా శ్రియా రెడ్డి ఓ పసిబిడ్డకి పాలిస్తూనే.. ఉగ్రరూపంలో కనిపించిన తీరు ఆకట్టుకుంది.

"కొబ్బరిమట్ట" నా కెరీర్ లో ఎంతో స్పెషల్ మూవీ, సంపూర్ణేష్ కోసం ఈ నెల 14న రీ రిలీజ్ చేస్తున్నాం - రైటర్, ప్రొడ్యూసర్ సాయి రాజేష్

జన తెలంగాణ సినిమా

సాయి రాజేష్ స్క్రిప్ట్ అందించి నిర్మించిన హిలేరియస్ మూవీ "కొబ్బరిమట్ట" ప్రేక్షకుల్ని బాగా నవ్వించింది. సంపూర్ణేష్ బాబు హీరోగా నటించిన ఈ చిత్రం ఈ నెల 14న రీ రిలీజ్ కు రాబోతోంది. ఈ చిత్రాన్ని వల్లంశెట్ల కృష్ణారావు సమర్పణలో అమృత ప్రొడక్షన్స్ బ్యానర్ పై సాయి రాజేష్ నిర్మించారు. ఇషికా సింగ్, గీతాంజలి, షకీలా కీలక పాత్రల్లో నటించారు. 2019 ఆగస్టు 10న ప్రేక్షకుల ముందుకొచ్చిన "కొబ్బరిమట్ట" ఆద్యంతం నవ్వించి మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా రీ రిలీజ్ సందర్భంగా ఈ రోజు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

రైటర్, ప్రొడ్యూసర్ సాయి రాజేష్ మాట్లాడుతూ – నా కెరీర్ లో "కొబ్బరిమట్ట" ఎంతో స్పెషల్ మూవీ. ఈ సినిమా టైమ్ లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఫైనాన్స్ పరంగా కష్టాలు చూశాం. ఆ నాలుగేళ్ల శ్రమ ఆగస్టు 10న "కొబ్బరిమట్ట" రిలీజ్ రోజున మ్యాట్నీ, ఫస్ట్ షోలతో ఫలితాన్నిచ్చింది. ఈ సినిమా సాధించిన విజయం మాకు ఎంతో నమ్మకాన్ని, ధైర్యాన్ని, సంతోషాన్ని అందించింది. సినిమాకున్న పవర్ ఏంటో ఆ రోజు తెలిసింది. మనం ఇక్కడ మరిన్ని మూవీస్ చేసుకోవచ్చు అనే కాన్ఫిడెన్స్ మాలో కలిగింది. నాకు బేబి, చెన్నై లవ్ స్టోరీస్ విజయాలు సంతోషాన్నిచ్చినా "కొబ్బరిమట్ట" అందించిన విజయం మాత్రం ఎప్పటికీ మర్చిపోలేను. సంపూర్ణేష్ ను హృదయకాలేయం సినిమాతో పరిచయం చేశాక మా కాంబోలో రెండో చిత్రంగా "కొబ్బరిమట్ట" సినిమా వచ్చింది. సంపూతో వర్క్ చేస్తున్నప్పుడు రైటింగ్ లో కొత్త కొత్త ప్రయోగాలు చేశాం. రెండు



నిమిషాల నాన్ స్టాప్ డైలాగ్, మూడు నిమిషాల డైలాగ్..ఇలా రాశాను. సంపూ బాగా పర్ ఫార్మ్ చేసేవాడు. "కొబ్బరిమట్ట" సినిమా డైలాగ్స్ ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ఇన్నేళ్ల తర్వాత కూడా మా డైలాగ్స్ ఇంత పాపులర్ అవుతాయని మేము అప్పుడు ఊహించలేదు. అందరూ మీ "కొబ్బరిమట్ట" రిలీజ్ చేయండి అని అడుగుతుంటారు. మా సంపూర్ణేష్ కోసం ఈ నెల 14న సినిమాను లిమిటెడ్ థియేటర్స్ లో రీ రిలీజ్ చేస్తున్నాం. అప్పుడు మేము పడిన కష్టాన్ని, మా మెమొరీస్ ను మరోసారి తెరపై చూసుకోవాలని అనుకుంటున్నాం. మిమ్మల్ని మా సినిమా ద్వారా మరోసారి నవ్విస్తామని ఆశిస్తున్నాం. మరో పదిహేను ఇరవై రోజుల్లో బేబి హిందీ సినిమా షూటింగ్ ఉంది. తర్వాత తెలుగు సినిమా చేస్తాను. ఆ సినిమా స్టోరీ రెడీగా ఉంది. అన్నారు.

హీరో సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ – ఈ సినిమాలో సాయి రాజేష్ అన్న నాతో మూడు క్యారెక్టర్స్ చేయించారు. ఈ సినిమాలో నాతో 3 నిమిషాల 20 సెకన్ల భారీ డైలాగ్ చెప్పించాడు. సినిమా రిలీజైన ఇన్నేళ్ల తర్వాత కూడా చాలా మంది ఫోన్స్ చేసి మీ కొబ్బరిమట్ట సినిమా మాకు చాలా ఇష్టమని చెబుతుంటారు. అన్న రాసిన స్క్రిప్ట్ వల్లే మా మూవీ అందరికీ గుర్తుండిపోయింది. సాయి రాజేష్ అన్న చెప్పినట్లు ఈ సినిమా టైమ్ లో చాలా ప్రాబ్లమ్స్ ఫేస్ చేశాం. ఎప్పుడు షూటింగ్ జరుగుతుందో తెలియని పరిస్థితి. కానీ మా సినిమా సాధించిన విజయం అన్నీ మర్చిపోయేలా చేసింది. నన్ను చాలా మంది మీ "కొబ్బరిమట్ట" రీ రిలీజ్ చేయమని అడిగేవారు. నేను సాయి రాజేష్ అన్నతో ఈ విషయం చెబితే మంచి డేట్ చూసుకుని రీ రిలీజ్ చేద్దామని చెప్పారు. అది ఈ నెల 14కు కుదిరింది. మీరు మీ దగ్గరలోని థియేటర్స్ లో మా సినిమాను ఎంజాయ్ చేయండి. సాయి రాజేష్ అన్నతో మా కాంబోలో మరో సినిమా తప్పకుండా ఉంటుందని ఆశిస్తున్నా. అన్నారు.

హీరోయిన్ ఇషికా సింగ్ మాట్లాడుతూ – ఈ సినిమా షూటింగ్ టైమ్ లో ఒక సీనియర్ యాక్టర్ అన్నారు ఈ సినిమా రిలీజ్ అవుతుందా అని. అప్పుడు మా మూవీ పరిస్థితిని ఆ యాక్టర్ మాటల్లో అర్థం చేసుకోవచ్చు. కానీ ఈ సినిమాకు ఎన్ని సమస్యలు వచ్చినా సాయి రాజేష్ స్ట్రాంగ్ గా నిలబడ్డాడు. ఒక పోరాటం చేశాడు. ఇప్పుడు అయనకు ఫైనాన్స్ దొరుకుతుంది, స్టార్స్ కథలు వింటారు. కానీ అప్పుడు సిచ్యువేషన్ వేరు. సాయి రాజేష్, సంపూ, మేమంతా సినిమా మీద ప్యాషన్ తో వర్క్ చేశాం. ఇప్పటికీ మా రిలేషన్ అలాగే ఉంది. మేము తరుచూ కలవకున్నా ఎవరికి ఇబ్బంది వచ్చినా మరొకరం కాల్ చేసి మాట్లాడుకుంటాం. ఆ ఫ్రెండ్షిప్ మాలో ఇప్పటికీ అలాగే ఉంది. సక్సెస్ వచ్చినా సాయి రాజేష్, సంపూ ఏమాత్రం మారలేదు. వాళ్లు అలాగే ఉన్నారు. అన్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775